ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
భద్రాద్రి
కొత్తగూడెం
12
సోమవారం 21 ఆగస్టు 2017



మళ్లీ తెరపైకి

కల్యాణ లడ్డూ

- ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధం!
- లడ్డూ ప్రసాద ప్రతిపాదిత ధరలను వెల్లడించిన దేవస్థానం
- పది రోజుల్లో అభిప్రాయాలు వెల్లడించాలని భక్తులకు సూచన
- సెప్టెంబరు ఒకటి నుంచి అమలు చేస్తాం: కార్యనిర్వహణాధికారి



9



కాదేదీ కల్తీకనర్హం

- నిత్యావసరాలే టార్గెట్
- భారీగా వెనకేసుకుంటున్న అక్రమార్కులు
- వెన్నుదన్నుగా నిలుస్తున్న 'కాటేదాన్' ముఠా
- ఆహార తనిఖీ శాఖను వేధిస్తున్న సిబ్బంది కొరత
- ఇరు జిల్లాలకు ఒకేఒక్క అధికారి
- తూతూమంత్రంగా తనిఖీలు.. నామమాత్రంగా కేసులు

మీరు ఉదయాన్నే టీ లేదా కాఫీ తాగుతారా? అందుకు వాడుతున్న టీ, కాఫీ పొడిని పరీక్షించండి. కూరల్లో బయట దొరికే అల్లం, వెల్లుల్లి పేస్ట్, కారం వినియోగిస్తారా? ఒక్కసారి నిశితంగా పరిశీలించండి. ఎందుకంటే నిత్యావసరాలు కల్తీ అవుతున్నాయి.. కాదు కాదు దొడ్డిదారి సంపాదనకు అలవాటు పడ్డ అక్రమార్కులు కల్తీ చేస్తున్నారు. ఇటీవల ఇరు జిల్లాల్లో అధికారుల తనిఖీల్లో కల్తీ వస్తువుల తయారీ వెలుగు చూడటం నివ్వెరపరుస్తుండగా.. వీరి వెనుక హైదరాబాద్ కాటేదాన్ ముఠా ఉండటం ఆందోళన రేకెత్తిస్తోంది.

-కొత్తగూడెం క్రైం

సెంటర్‌స్ప్రెడ్‌లో



విజిటింగ్ ఎమ్మెల్యేను కాదు

- వచ్చే ఎన్నికల్లో 'గూడెం' నుంచే పోటీ
- తుమ్మలతో కోల్డ్‌వార్ సత్యదూరం
- నిబంధనల ప్రకారమే కాంట్రాక్టర్లకు పనులు మంజూరు
- ఉద్యమ నాయకులకే పదవుల కేటాయింపు
- 'ఆంధ్రజ్యోతి' పెన్‌షాట్‌లో ఎమ్మెల్యే జలగం వెంకటరావు

పెన్ షాట్

'విజిటింగ్ ఎమ్మెల్యేను కాదు. అభివృద్ధి పనుల నిమిత్తం వివిధ ప్రాంతాలు తిరుగుతుంటాను. ఆ మాత్రం దానికే అలా అంటే ఎలా? ఆరు నూరయినా, నూరు నూటయాభైఅయినా వచ్చే ఎన్నికల్లో కొత్తగూడెం నుంచే పోటీ చేస్తా. మంత్రి తుమ్మలతో కోల్డ్‌వార్ లేదు. ఇద్దరం వేర్వేరు పార్టీల నుంచి వచ్చాం. ఎవరి పంథా వారిది. ఉద్యమంలో పాల్గొన్న నాయకులకే పదవులు ఇస్తున్నాం. కాంట్రాక్టర్లకు పనుల కేటాయింపులో పారదర్శకత పాటిస్తున్నామని' ఎమ్మెల్యే జలగం వెంకటరావు పేర్కొన్నారు. 'ఆంధ్రజ్యోతి' పెన్‌షాట్‌లో పలు ఆసక్తికర ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

-ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం

9

పురపాలకాల్లో

ఎల్‌ఈడీ కాంతులు



దీపాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఇన్‌చార్జ్ కమిషనర్ భాస్కర్ గౌడ్, ఏఈ రాజేష్ (ఫైల్)

- విద్యుత్ దుబారా నియంత్రణ దిశగా అడుగులు
- నిర్వహణ బాధ్యత ఈఈఎస్ఎల్‌కు
- ప్రతినెలా బిల్లులు యాభైశాతం తగ్గే అవకాశం

12

'భద్రాద్రి' పై కమలం కన్ను!

- పార్టీ బలోపేతం దిశగా కసరత్తు
- నాలుగు అసెంబ్లీ స్థానాలపై వ్యూహ రచన
- ప్రజా సమస్యలపై ఆందోళనలకు కార్యాచరణ

9

రామయ్య దర్శనానికి ఆంక్షలు

- గుర్తింపు కార్డు తప్పనిసరి(ట)!
- మహిళా భక్తులతో సమావేశమైన ఈవో
- ప్రతి నెలా రెన్యువల్ చేసుకోవాలంటూ సూచన


కాంట్రిబ్యూటరీ పెన్షన్‌కు 10శాతం చందా..

బోనకల్: గత యూపీఏ ప్రభుత్వం ప్రపంచబ్యాంకు ఆదేశాల ప్రకారం ఉద్యోగుల ఖర్చుల తగ్గింపులో భాగంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకానికి శ్రీకారం చుట్టి చట్టసవరణ చేసింది. మన రాష్ట్రంలో 1-9-2004నుంచి ఉద్యోగంలో చేరిన వారికి నూతన పెన్షన్ పథకం (ఎన్‌పీఎస్) అమలు చేస్తూ జీవో ఎంఎస్.నెం.654, తేదీ. 22-09-2004 ద్వారా అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రవేశపెట్టింది. ఈ పథకం విధి విధానాలను జీవో ఎంఎస్ నెం.655, తేదీ. 22-09-2004ద్వారా తెలిపారు. ఈ పథకం పరిధిలోని వారికి ఏపీఆర్‌పీఆర్ 1980 వర్తించదు. ఏపీజీపీఎఫ్ నిబంధనలు వర్తించవు. ప్రతీ నెల బేసిక్ పే, డీఏ నుంచి 10శాతం చందాగా చెల్లించాలి. దానికి సమానంగా ప్రభుత్వం వాటా ఈ పథకంలోని ఉద్యోగుల ఖాతాలో జమవుతుంది. మెమో నెం.30857/422/పెన్షన్-1/ఎ22010 ద్వారా చెల్లింపు మొత్తాలను తీసుకోవచ్చునని తెలియజేసింది. దీనికి విధివిధానాలు సరిగా లేనందున, ప్రభుత్వం మరో జీవోఎంఎస్ నెం.62 తేదీ. 7-3-2014న జారీ చేసి మూడు సందర్భాలలో ఎన్‌పీఎస్‌లో జమ అయిన మొత్తాన్ని తీసుకోవచ్చును.



మనస్సుకు బలం.. ధ్యానం

కొత్తగూడెం అర్బన్: అతి చిన్న విత్తనం నుంచే పెద్ద మర్రిచెట్టు పుట్టిందన్న సత్యం అందరికి తెలిసిందే. అయితే అది ఎలా పుట్టిందో తెలుసుకోవాలంటే మన మనస్సుయందు లగ్నం చేయాలి. ఏకాగ్రత, నమ్మకం, ఆత్మవిశ్వాసం, ఆ మూడు కావాలంటే ధ్యానం చేయడమే సరైన మార్గం. ధ్యానానికి యోగాని కి సాక్షాత్తు ఆ పరమశివుడే ఆది పురుషుడు. ఆది పరాశక్తి నుంచి త్రిమూర్తుల వరకు మహార్షుల నుంచి మహాయోగుల వరకు ప్రతిఒక్కరు ధ్యానం (తపస్సు)లో తరించిన వారే. మనమందరం ధ్యానించేది ఆ దేవుళ్లనే కదా. మరి ఆ దేవుళ్లు ధ్యానించేవి ఎవర్ని అన్న సందేహం కలగడం సహజం. మరి దేవతల కన్న బలమైన మహత్తరమైన మహాశక్తి మరోకటి ఉంది. ఆ శక్తే మనస్సు. మనస్సు బలంగా ఉన్నప్పుడే ఏ పనైనా చేయగలం. ఆ మనస్సును స్థిరంగా ఉంచుకోవడానికే ధ్యానం చేయడం అవసరం. ధ్యానం అంటే నిర్మలమైన, నిశ్చలమైన నీలోకి నీవు చేసే ప్రయాణం.



ఉపాధ్యాయ వృత్తిపై మమకారం

సమ్మయ్య, మండల విద్యాశాఖాధికారి
దమ్ముగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ఇంటర్వ్యూ Interview

వ్యవసాయ కుటుంబమయినా కుటుంబ సభ్యులు తనను చదువుకోవాలని ప్రోత్సహించారు. తల్లిదండ్రులు నిరక్షరాస్యులైనా లోకజ్ఞానాన్ని నేర్పించారు. తాము పుస్తకాలు పట్టుకోకున్నా కొడుకును పాఠశాలకు పంపించారు. చిన్నప్పటి నుంచి తోటివారికంటే మెరుగైన మార్కులు సాధించేవారు సమ్మయ్య. ఆయనకు ఉపాధ్యాయ వృత్తంటే ఎంతో ఇష్టం. సుద్దముక్కతో నల్లబల్లపై రాయడం ఎంతో ఇష్టం. ఆ క్రమంలోనే రెవెన్యూ శాఖలో వచ్చిన ఉద్యోగాన్ని వదిలేశారు. స్కూల్ అసిస్టెంట్‌గా పాఠశాలలో ప్రవేశించారు. 'ఆంధ్రజ్యోతి' పలుకరింపుతో ఆయన ఆత్మీయంగా మాట్లాడారు..

దుమ్ముగూడెం

బోధనపై ఆసక్తి

మాది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ప్రస్తుత జయశంకర్ జిల్లాలోని వెంకటాపురం మండలం ఎదిర సమీపంలోని యాకన్నగూడెం. ఉపాధ్యాయ వృత్తిపై మమకారంతో తొలుత వచ్చిన వీఆర్‌వో ఉద్యోగాన్ని వదులుకున్నానని మండల విద్యాశాఖాదికారి సున్నం సమ్మయ్య తెలిపారు. నాలుగు ఎకరాల వ్యవసాయభూమి ఉన్నప్పటికీ పంటలు పండేది కాదు. మేము ముగ్గురం సంతానం. పశుసంపద ఎక్కువ ఉండడంతో చదువుకు సంబంధించిన ఖర్చులకోసం ఎన్నడూ ఇబ్బందులు పడలేదు. భార్య సత్యవతి చర్ల మండలం ఉంజుపల్లిలో ఉపాధ్యాయురాలు. మాకు ఒకబాబు, పాప ఉన్నారు.

గ్రామంలో తొలి ఉద్యోగి..

యాకన్నగూడెంలో ప్రభుత్వోద్యోగం పొందిన తొలి వ్యక్తిని నేనే. ఒకటి నుంచి నాలుగో తరగతి వరకు నిత్యం ఒక కిలోమీటరు నడిచి చదువుకోవాల్సి వచ్చింది. ఐదు నుంచి పదోతరగతి వెంకటాపురం వసతిగృహంలో,చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్, డిగ్రీ భద్రాచలంలోనూ, బీఈడీ కాకతీయ యూనివర్సిటీలో చదివా. 2001లో డీఎస్సీలో స్కూల్ అసిస్టెంటుగా ఉద్యోగం సాధించా.

నాన్న చనిపోవడం కలచివేసింది..

పొలం పనులకు వెళ్తున్న నాన్న రోడ్డు ప్రమాదంలో 2010లో మృతిచెందం కలచివేసింది. తల్లిదండ్రులు నాగమ్మ, కన్నయ్యలు నిరక్షరాస్యులైనప్పటికీ చిన్నప్పటి నుంచి పట్టుదలతో చదివాను. ఉపాధ్యాయులు ధనరాజు తననెంతో ప్రోత్సహించే వారు. బాల్యం నుంచి పడ్డ కష్టానికి తగ్గ ఫలితం లభించిందని సంతోషిస్తుంటాను.

కలుపు మందుల వినియోగంలో జాగ్రత్తలు

కలుపు నివారణలో జాగ్రత్తలు
రసాయనాల వాడకంలో మెలకువలు
ఖమ్మం డాట్ సెంటర్ కో - ఆర్డినేటర్ ఆర్. శ్రీనివాసరావు సూచనలు

పంటలు ఎదగకుండా అడ్డుపడే కలుపు రైతులకు ప్రధాన సమస్యగా మారింది. ఎరువులు, భూమిసారాన్ని పీల్చేసి ప్రధాన పైరుపై ప్రభావం చూపే అవసరం లేని మొక్కల తొలగింపు తప్పనిసరైంది. భూమి బలాన్నంతా లక్కునే చెత్తమొక్కలతో దిగుబడి తగ్గుతోంది. పొలం పనులు జోరుగా సాగుతున్న నేపథ్యంలో కూలీల దొరక్క రసాయన మందుల వైపు రైతులు మొగ్గు చూపుతున్నారు. కలుపు నివారణ మందుల వినియోగం, జాగ్రత్తలపై శాస్త్రవేత్తల సూచనలు..

- ఖమ్మం వ్యవసాయం

ప్రస్తుత పొలం పనులు జోరుగా సాగుతున్న తరుణంలో వ్యవసాయరంగంలో కూలీల సమస్య అధికంగా ఉంది. కలుపు నివారణకు కూలీలు దొరక్క రైతులు ప్రత్యామ్నాయాన్నివెతుకుతున్నారు. అన్నదాత లు చాలా వరకు వివిధ పంటల్లో కలుపు నివారణకు కలుపు మందులు తప్పనిసరి పరిస్థితుల్లో వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో కలుపు మందుల పిచికారి సమయంలో రైతులు కొన్ని నిబంధనలు పాటించకపోతే ఆర్థికంగా నష్టం వాటిల్లడమేగాక కలుపు నివారణ సైతం సరిగ్గా జరగదు. కలుపు మందుల వాడకంలో జాగ్రత్తలు పాటిస్తే సమర్థవంతంగా కలుపు నివారణ చేయడమేగాక ఆర్థికంగా రైతులు లాభపడతారని డాట్ సెంటర్ కో ఆర్డినేటర్, శాస్త్రవేత్త డా. ఆర్. శ్రీనివాసరావు అన్నారు. ఆ సమయంలో అన్నదాతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.



డాట్ సెంటర్ కో ఆర్డినేటర్, శాస్త్రవేత్త డా. ఆర్. శ్రీనివాసరావు

కలుపు రసాయనాలు వాడకంలో జాగ్రత్తలు

- గాలికి ఎదురుగా పిచికారి చేయరాదు.
- గాలి వేగంగా అధికంగా ఉన్నప్పుడు పిచికారి చేయకూడదు.
- పక్క పొలాల్లో పత్తి, కూరగాయలు, ఆకుకూరలు ఉన్నప్పుడు 2.4 డీ సంబంధిత రసాయనాలు వాడకూడదు.
- సాళ్లలో పిచికారి చేసేటప్పుడు పైరుమీద పడకుండా కేవలం మొక్కల మీద మాత్రమే పడే విధంగా పిచికారి చేయాలి.
- ఏ పైరుకు సిఫారసు చేసిన మందును ఆ పైరుకే వాడాలి.
- సిఫారసు చేసిన మోతాదుకు మించి మందు వాడరాదు.
- కలుపు నిర్మూలన రసాయనాలను ఇతర సస్యరక్షణ మందులతో కలిపి పిచికారి చేయరాదు.
- కలుపు మందులు వాడినప్పటికీ వంద శాతం కలుపు నిర్మూలన కాదు. అంతర సేద్యం కానీ, కూలీలతో గానీ, మిగిలిన కలుపును నిర్మూలించి నివారణ చేయాలి.
- సస్యరక్షణ మందుల వాడకంలో మాదిరిగానే కలుపు మందులు వాడే సమయంలో సైతం జాగ్రత్తలు పాటించాలి.
- పిచికారి చేసే సమయంలో పొగ తాగరాదు. పాన్‌లు, వక్కపొడి, ఇతర తినుబండారాలు తినకూడదు.
- పిచికారి సమయంలో నేలలో తగినంత తేమ ఉండేలా చూడాలి. సాధారణ నేలలో తక్కువ, బరువైన నేలలో ఎక్కువ మోతాదులో రసాయనాలను సమానంగా పడేటట్టు పిచికారి చేయాలి.



- కలుపు మొక్కలను బట్టి మందులను ఎంపిక చేసుకుని పిచికారి చేయాలి.
- మందువాసన పీల్చకుండా ముఖానికి ముసుగు ధరించాలి.
- శరీరంపై మందు పడితే వెంటనే సబ్బుతో శుభ్రపరచాలి.
- మందు పిచికారి, చల్లేసమయంలో విష ప్రభావానికి గురైతే వెంటనే డాక్టర్ వద్దకు మందు డబ్బాతో వెళితే విరుగుడు సులభంగా ఇవ్వగలుగుతారు.
- రసాయనాలను చేతితో కలపరాదు. పైరు పిలక దశ, వెన్ను దశల్లో మందు వాడకూడదు.
- తేలిక, గరప నేలల్లో తక్కువ మోతాదులోను, సేంద్రియ పదార్థాలు ఎక్కువగా ఉన్న నల్లరేగడి నేలల్లో ఎక్కువ మోతాదులో మందులు పిచికారి చేయాలి.

పందిరిపంట.. లాభాలు ఇంట

బోడకాకరపై ఆసక్తి చూపుతున్న రైతులు

కారేపల్లి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కారేపల్లి మండలంలో కొందరు రైతులు సాగుచేస్తున్న పందిర్లపై బోడకాకర సాగు రైతులకు సిరులు కురిపిస్తోంది. బోడకాకరకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉండటంతో పంటసాగుపై రైతులు మక్కువ చూపుతున్నారు. పదిర్లపై కాకరతీగలను పెంచడంతో తీగేకుకాసిన కాయలు కోసుకునే వీలుగా ఉంటుందని రైతులు అంటున్నారు. బోడకాకర కిలో రూ. 180 నుంచి రూ. 220వరకు విక్రయిస్తున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించవచ్చనే ఆత్మవిశ్వాసంతో సాగుపై దృష్టి సారిస్తున్నట్లు రైతులు తెలిపారు.

తక్కువ పెట్టుబడితో సాగు

- నారాయణ, రైతు, కారేపల్లి

అతితక్కువ పెట్టుబడులతో బోడకాకార సాగు చేపట్టాం. పందిర్లు వేసి పంటను సాగు చేస్తున్నాం. కోతకు వచ్చి ప్రస్తుతం రోజూ ఆదాయం వస్తోంది. పెట్టుబడి పూడుతోంది. కోతుల బెడద తీవ్రంగా ఉంది. దీంతో కాస్తా ఇబ్బంది పడుతున్నారు.





ప్రసవ వేదన

- పురిటి నొప్పులతో గర్భిణి నరకయాతన
- వైద్యశాలకు తరలిస్తుండగా ఆటోలోనే ప్రసవం
- అడ్డు తగిలిన చింతగుప్ప వాగు
- 108లో భద్రాచలం తరలింపు.. తల్లీబిడ్డ క్షేమం


జన్మించిన శిశువు



బాలింతను వాగు దాటిస్తున్న దృశ్యం, రమ్యను భద్రాచలం తరలిస్తున్న దృశ్యం

చర్ల: నాడు ఎర్రంపాడు గ్రామానికి చెందిన గిరిజన మహిళ అటవీ మార్గంలో ప్రసవించిన ఘటన మరువ ముందే.. నేడు మరో గిరిజన మహిళ పురుటి నొప్పులతో బాధ పడుతూ ఆటోలోనే ప్రసవించింది. వైద్యశాలకు తరలిస్తుండగా వాగు అడ్డు తగలడంతో ఆ తల్లి నరకం చవిచూసింది. నెత్తుటి మరకలు, పుట్టిన బిడ్డతో వాగు దాటుతూ కన్నీరు పెట్టింది. ఈ హృదయ విదారక సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలోని చింతగుప్ప వాగు వద్ద ఆదివారం జరిగింది. మండల పరిధిలోని కుర్నపల్లికి చెందిన ఇర్పా రమ్య పురిటి నొప్పులతో బాధపడుతోంది. కుటుంబ సభ్యులు ఆటోలో సత్యనారాయణపురం వైద్యశాలకు బయలుదేరారు. కాగా బోదనెల్లి గ్రామం దాటిన తర్వాత రమ్యకు ఆటోలోనే కాన్పు జరిగింది. మగబిడ్డకు జన్మనిచ్చింది. ఇదేక్రమంలో 108 సమాచారం అందించారు. అనంతరం అదే ఆటోలోనే బయలు దేరారు. కాగా చింతగుప్ప గ్రామ శివారుకు రావడంతో వాగు పొంగుతోంది. చిన్న వాహనం కావడంతో ఆటో నిలిచిపోయింది. కాగా ఇదే క్రమంలో 108 సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. అతి కష్టం మీద కుటుంబ సభ్యుల సహకారంతో వాగు దాటించారు. ప్రథమ చికిత్స అందించారు. రమ్యకు ఏడు నెలలకే కాన్పు కావడంతో పుట్టినబిడ్డ బరువు తక్కువగా ఉన్నాడు. దీంతో భద్రాచలం ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రస్తుతం తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు.

108 సిబ్బంది తీరు పై విమర్శలు

కాన్పు అనంతరం రమ్యను వాగుదాటించిన ఘటనపై 108 సిబ్బంది తీరుపై పలు విమర్శలు వస్తున్నా. నీరు తక్కువగా ఉన్నా బాలింత మహిళను ఎందుకు వాగు దాటించాల్సి వచ్చిందని పలువురు ప్రశ్నిస్తున్నారు. కాన్పు అనంతరం బాలింతే వాగు దాటింది మరి భారీ 108 వాహనం దాటదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. కావాలనే ఆమెను వాగుదాటించి వీడియోలు తీసి ఉద్రిక్త పరిస్థితులు కల్పించారని ఆరోపిస్తున్నారు. నీరు ఎక్కువగా ఉండడం, అటు ఇటు రోడ్డు బురదమయంగా మారడం.. గోతులు ఉండటంతో వాహనాన్ని అవతలి వైపు తీసుకువెళ్ల లేదని 108 పైలైట్ రవీందర్ తెలిపారు.

డెంగ్యూతో మహిళ మృతి

పాల్వంచటౌన్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని గాంధీనగర్‌కు చెందిన మలుగూరి సరిత (25) డెంగ్యూతో ఆదివారం తెల్లవారు జామున మృతిచెందింది. ఆమెకు వారం రోజుల క్రితం జ్వరం రాగా, ఆర్ఎంపీ వద్ద చికిత్స పొందుతోంది. అయిన ప్పటికీ జ్వరం తగ్గకపోవడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహించి, డెంగ్యూ జ్వరంగా నిర్ధారించారు. అక్కడ కూడా పరిస్థితి చక్కబడలేదు. ప్లేట్‌లెట్స్ పడిపోవడంతో అక్కడి వైద్యులు హైదరాబాద్‌కు సిఫారసు చేశారు. శనివారం హైదరాబాద్ తీసుకెళుతుండగా మార్గమధ్యలో మృతిచెందింది. మృతురాలికి భర్త దుర్గశంకర్, మూడేళ్ల పాప, ఆరేళ్ల బాబు ఉన్నారు. దంపతులు కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు.మృత దేహాన్ని ఉమ్మడి జిల్లా తెలుగు దేశం అధ్యక్షుడు తుళ్లూరి బ్రహ్మయ్య, స్థానిక నాయకులు యలమర్తి రవీంద్రబాబు, పాటిబండ్ల అబినవ్, వైఆర్. అప్పారావు, కట్టా శ్రీధర్ కుటుంబ సభ్యులను ఓదార్చారు.

వివాహిత ఆత్మహత్య

తిరుమలాయపాలెం: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓవివాహిత ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ మృతిచెందింది. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలోని తిప్పారెడ్డిగూడెం శివారు రాకాసితండాకు చెందిన పోతుగంటి పుష్పలత(35) ఈనెల 14న ఎలుకల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగాఉండడంతో హైదరాబాదు తరలించగా చికిత్స పొందుతూ ఆమె ఆదివారం మృతిచెందింది. మృతురాలికి భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు

పాముకాటుతో విద్యార్థిని మృతి

ఇంట్లో నిద్రిస్తుండగా ఘటన

ఖమ్మం పోలీస్ క్వార్టర్స్‌లో విషాద ఛాయలు

ఖమ్మం క్రైం: ఇంట్లో నిద్రిస్తున్న ఓ చిన్నారిని పాము కాటు వేయటంతో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ విషాద సంఘటన ఖమ్మంలో శనివారం రాత్రి జరిగింది. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం నర్సింహులగూడెంకి చెందిన నకిరికంటి ఉపేంద్ర ఉమాభారతి దంపతులు కొంతకాలంగా పోలీస్ కార్టర్స్‌లో నివాసం ఉంటున్నారు. వారికి సిరి వెన్నెల (10) అనే కుమార్తె ఉంది. ఆమెపోలీస్ క్వార్టర్స్‌లోని కృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్‌లో నాలుగో తరగతి చదువుతోంది. ఆమె తల్లి ఉమా భారతి ఇదే పాఠశాలలో ఆయాగా పని చేస్తోంది. ఉపేంద్ర ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. కుటుంబ సభ్యులంతా శనివారంరాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా సిరివెన్నెల తెల్లవారు ఝామున హఠాత్తుగా నిద్ర లేచింది. కడుపునొప్పి వస్తోందని, కళ్ళ తిరుగు తున్నాయని ఏడుస్తూ చెప్పింది. తల్లిదండ్రులు పరిశీలించగా నోటివెంట నురుగు రావటం గమనించారు. పరిసరాలు గమనించగా ఆమె నిద్రించిన పక్కకింద కట్ల పాము కనిపించింది. వెంటనే పాము ను చంపి బాలికను ఆసుపత్రికి తరలించగా పాప చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేశారు.


సిరివెన్నెల

గొల్లపూడిలో విషాదం

- అనారోగ్యంతో అక్కాతమ్ముడి మృతి
- మృతుల్లో మాజీ ఎంపీటీసీ, వరుసకు సోదరి

వైరా: అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ ఎంపీటీసీ, ఆయన బాబాయి కుమార్తె కొన్నిగంటల వ్యవధిలోనే మృతి చెందారు. ఈ విషాద ఘటన ఖమ్మం జిల్లా వైరా మండలంలో జరిగింది. ఈఘటన గ్రామ స్థులను కంటతడి పెట్టించింది. స్థానికుల కథనం ప్రకారం. గొల్లపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు రాపాల కొండయ్య(56) ఆయన బాబాయి కుమార్తె (వరుసకు అక్క) తాతా లక్ష్మీ(57) కొన్నిగంటల వ్యవధిలోనే మృతి చెందారు. శనివారం రాత్రి లక్ష్మీ మృతిచెందగా, కొండయ్య ఆదివారం తెల్లవారుజామున మృతిచెందారు. వీరిద్దరు కూడా కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నారు. లక్ష్మీభర్త తాతా బసవయ్య టీఆర్ఎస్ సీనియర్ నాయకుడిగా వ్యవహరిస్తున్నారు. లక్ష్మీ అంత్యక్రియలు ఆది వారం జరిపిన కొద్దినిమిషాల అనంతరం కొండయ్య అంత్యక్రియలు నిర్వహించారు. మృత దేహాలను వైరా ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్, టీడీపీ వైరా నియోజకవర్గ ఇన్ చార్జి మాలోతు రాందాస్‌నాయక్, టీడీపీ వైరా, కొణిజర్ల మండలాల అధ్యక్షుడు చెరుకూరి చలపతిరావు, తాతా సుధాకర్ పలు పార్టీల నాయకులు సందర్శించి నివాళులర్పించారు.

వలసకూలీ దుర్మరణం

- కేటీపీఎస్ ఏడోదశలో ప్రమాదం
- బిహార్‌వాసి మృతి

కేటీపీఎస్(పాల్వంచ): పొట్టకూటికోసం వచ్చి ఓ వలసకూలీ మృతిచెందాడు. ఈ సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కేటీపీఎస్(కాకతీయ థర్మల్ పవర్ స్టేషన్) ఏడోదశలో జరిగింది. బిహార్ రాష్ట్రంనుంచి ఆరునెలల క్రితం పాల్వంచ వచ్చిన రాహుల్ కుమార్ మండల్ (20)కుంజులాయిడ్ కంపెనీలో పనిచేస్తున్నాడు. ఆదివారం ఉదయం కేటీపీఎస్ ఏడో దశ బ్లాసింగ్ ప్లాంట్ వద్ద కాంక్రిట్ పనుల్లో భాగంగా సాండ్ ఆపర్ యంత్రంలో ఇసుక నింపుతున్నాడు. ప్రమాదవశాత్తూ చెయ్యి లోపలకు వెళ్లింది. బెల్టు రాహుల్ మెడకు చుట్టుకోవటంతో తీవ్రంగా గాయపడ్డాడు. కొత్తగూడెంలో చికిత్స పొందుతూ రాహుల్ మృతిచెందాడు. పాల్వంచ పోలీసులు కేసు నమోదు చేశారు.


రాహుల్ మృతదేహం

లారీ యజమానుల సంఘం ఈసీ సభ్యుడు రవి మృతి

ఖమ్మం గాంధీచౌక్: ఖమ్మంలారీ యజమానుల సంఘం కార్యవర్గసభ్యుడు మేకారవి(48) ఆదివారం మృతి చెందారు. నగరంలోని బోస్‌సెంటర్‌లో నివాసం ఉంటున్న ఆయన కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. ఆయన మృతిపట్ల లారీ యజమానుల సంఘం అధ్యక్షకార్యదర్శులు నకిరికంటి సత్యంబాబు, బొజెడ్ల పూర్ణచందర్‌రావు నివాళులర్పించారు. వీరితోపాటు సంఘం మాజీ అధ్యక్షుడు కటకం వెంకటనారాయణ, పుట్టగుంట శ్రీనివాస్‌బాబు, సంఘం నాయకులు ఆవుల మహేష్, బాలరాజు, సతీష్, జొన్నల గడ్డ శ్రీనివాసరావు, సూదగాని ఉపేందర్, బొజెడ్ల సాంబశివరావు, నాగండ్ల మంగపతిరావు, కడవ సతీష్ ఉన్నారు.


రవి(ఫైల్)

జంబ్లింగ్ వర్డ్స్

1. WLKA ▸ ....
2. NGKI ▸ ....
3. DMBU ▸ ....
4. MEUT ▸ ....

జంతర్‌మంతర్

1. ద్భుఅతం ▸ ....
2. తణంక్ష ▸ ....
3. త్తిడిఒ ▸ ....
4. సంవికా ▸ ....

చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ వేలులో లేను
యతిలో ఉన్నా కానీ గతిలో లేను
సందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మనం ఉన్నతంగా ఎదగడానికీ, నష్టపోవడానికీ కారణం మన ఆలోచనలే.

రోబోల రికార్డ్ బ్రేక్ డ్యాన్స్

రోబో స్టెప్పు వేస్తే.. అదిరి పోతుంది కదూ! మరి ఒకేసారి వెయ్యికి పైగా రోబోలు కదం తొక్కితే.. డ్యాన్సులు చేసి అదరగొడితే అద్భుతం కదా! ఒకే సైజులోని రోబోలన్నీ కాలంలో ఒకే రీతిలో డ్యాన్స్ చేసి 'గిన్నిస్ పుటల్లో' స్థానం పొందాయి.



సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి పరిచిన 1069 రోబోలు విభిన్నంగా డ్యాన్స్ చేసి చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రపంచ రికార్డును సాధించి గిన్నిస్ పుటలకెక్కాయి. డబ్ల్యు.ఎల్ ఇంటిలెజెంట్ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ వీటిని రూపొందించింది. 'వన్ గ్రూప్ కంట్రోల్ సిస్టమ్' ప్రోగ్రామ్ ఆధారంగా ఇవి ఏకకాలంలో డ్యాన్స్ చేశాయి. చిందులతో కదం తొక్కిన ఆ రోబోల పేరు 'దోబి'. చైనాలో గతంలో జరిగిన బీర్ ఫెస్టివల్ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో 1007 రోబోలు బ్రేక్ డ్యాన్స్ చేసి గిన్నిస్ రికార్డు సృష్టించాయి. ఆ రికార్డును 'దోబి' రోబోలు ప్రస్తుతం బద్దలుకొట్టాయి. ఈ దోబి రోబోల ఎత్తు - 47.3 సెంటీమీటర్లు. ఇవి పాటలు పాడటంతో పాటు, ఫుట్‌బాల్ కూడా ఆడతాయి. కుంగ్‌ఫూ కూడా చేయడం విశేషం. వీటి డ్యాన్సింగ్ వీడియోను యూట్యూబ్‌లో గంట వ్యవధిలోనే లక్షల మంది చూశారు.

మీకు తెలుసా?

షాంఘై ఎక్స్‌పో పార్క్‌లో గత సంవత్సరం జరిగిన 'ఫ్రాన్స్ నేషనల్ పెవిలియన్ డే'లో సందర్శకులను అలరించేందుకు నిర్వాహకులు 20 రోబోలతో డ్యాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాదు వాటితో సాకర్ కూడా ఆడించారు.



'రోబో' స్టెప్పుల రికార్డు

ప్రభుదేవా డ్యాన్స్ మెరుపులు, చిరంజీవి స్టెప్పులు అందరికీ తెలుసు. మరి చిందులేసే రోబోలు తెలుసా? చైనా కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా 540 రోబోలు ఒకే వేదికపై డ్యాన్సులు చేసి అలరించాయి. అంతేకాదు ప్రపంచంలోనే అత్యధిక మంది వీక్షించిన టీవీ ప్రోగ్రామ్‌గా అది రికార్డులకెక్కింది. రోబోలు చిందేస్తుంటే 26 డ్రోన్లు ఆ నృత్యాన్ని వీడియో తీశాయి. చైనా సెంట్రల్ టెలివిజన్(సీసీటీవీ) ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయగా 70 కోట్ల మంది వీక్షించటం విశేషం. ప్రపంచంలోనే అత్యధిక ప్రజలు చూసిన కార్యక్రమంగా రోబో డ్యాన్స్ నిలిచింది. సాహిత్యాన్ని, సంగీతాన్ని అనుసరించి కొరియోగ్రాఫర్లు డ్యాన్స్ కంపోజ్ చేస్తారు. అదే విధంగా రోబోలు సంగీతానికనుగుణంగా నృత్యం చేసేలా వీటిని రూపొందించారు. 'ప్రతి రోబోలో 16 స్టీరింగ్ ఇంజిన్లు ఉన్నాయి. మానవుడి తల, కాళ్లు, చేతులు ఏ విధంగా అయితే కదుపుతారో అదే విధంగా రోబోలు కదలడానికి వీలుగా ఈ స్టీరింగ్ ఇంజిన్స్ ఉపయోగపడతాయి.

రోబోట్ డ్యాన్స్

రోబోలను ఇమిటేట్ చేస్తూ చేసే డ్యాన్సే 'రోబోట్ డ్యాన్స్'. మైఖేల్ జాక్సన్‌తో ఈ డ్యాన్స్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. 'డ్యాన్సింగ్ మెషిన్' పాటలో - మైఖేల్, తన సోదరులతో కలిసి 'రోబోట్ డ్యాన్స్' చేశారు. 'బిల్లి జీన్' అనే పాటలో కూడా 'రోబోట్ డ్యాన్స్' చేసి అలరించాడు.


మెల్‌బోర్న్ యూనివర్సిటీలో 'రోబోగాల్స్' అనే బృందం, 318 మంది 'రోబోట్ డ్యాన్స్' చేసి వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందారు.

ఔనా!



వాసన పసిగట్టే శక్తి శునకాల కన్నా, చీమలకే ఎక్కువ.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగు వేయండి



నవ్వుల్ నవ్వుల్

అప్పారావు : ఏరా! వెళ్లేటప్పుడు నాలుగు గంటల్లో విజయవాడ వెళ్లావు కదా! వచ్చేటప్పుడు ఎనిమిది గంటలు పట్టిందేం?

సుబ్బారావు : కారు తయారు చేసిన వెధవ ఎవడో గానీ, ముందుకు వెళ్లడానికి నాలుగు గేర్లు ఇచ్చాడు. వెనక్కి రావడానికి ఒకటే గేరు ఇచ్చాడు రా!

అప్పారావు : !!!!!!!!

టంగ్ ట్విస్టర్స్

1. Upper roller lower roller Upper roller lower roller. ..
2. Swan swam over the sea,
   Swim, swan, swim!
   Swan swam back again
   Well swum, swan!
3. I saw a saw that could out saw any other saw I ever saw.

చుక్కలు కలపండి



మీకు తెలుసా?



ప్రపంచంలో రెండు శాతం మందికి మాత్రమే ఆకుపచ్చ రంగు కళ్లు ఉంటాయి.

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. WALK 2. KING 3. DUMB 4. MUTE
జంతర్‌మంతర్ : 1. అద్భుతం 2. తక్షణం 3. ఒత్తిడి 4. వికాసం
చెప్పగలరా? : పాయసం

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాల్సిందే: పీఆర్‌టీయూ

భద్రాచలం: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాల్సిందేనని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.వెంకటేశ్వరరావు, బి.రవి కోరారు. ఆదివారం ఐటీడీఏ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సీపీఎస్ ఉద్యోగులు తలపెట్టిన సెప్టెంబరు 1 సెలవు కార్యక్రమానికి పీఆర్‌టీయూ మద్దతునిస్తోందన్నారు. 2017 వేసవిలో జరిగిన ఉపాధ్యాయ శిక్షణకు సంబంధించిన రెమ్యునేషన్‌ను వెంటనే విడుదల చేయాలని వారు కోరారు.

అధ్వాన రహ'దారు'లు

●ప్రజల అవస్థలు ● నడకే నరకమవుతున్న వైనం ●పట్టించుకోని అధికారులు


బురదమయమైన భద్రాచలం అశోక్‌నగర్ కాలనీ


రహదారి సమీపంలో చెత్తకుప్పలు

పలు ప్రాంతాలోని రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. చిన్నపాటి వర్షాలకే బురదమయంగా మారి నడిచేందుకు సైతం వీలులేకుండా ఉంటోంది. ఆ సమయంలో బురద రోడ్లపై వాహన ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. ఇంత జరుగుతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.


సంజీవరెడ్డిపాలెం శివారులో రోడ్డు దుస్థితి ఇదీ


భద్రాచలం-సారపాక ప్రధాన రహదారి

అశోకనగర్ కొత్తకాలనీలో..

భద్రాచలంటౌన్: భద్రాచలంలోని అశోకనగర్ కొత్తకాలనీలో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. పలు చోట్ల అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొంది. మరోవైపు రోడ్లపై చెత్తా చెదారం పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. సీసీ రోడ్లు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

నడిచేదెలా..?

అశ్వాపురం: రెండు రోజులుగా కురుస్తున్న ఎడ తెరిపి లేని వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో అంతర్గత రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. అశ్వాపురంతోపాటు మొండికుంట, మిట్టగూడెం, మల్లెలమడుగు, తుమ్మల చెరువు గ్రామ పంచాయతీల్లో అంతర్గత రహదారులు చిత్తడిగా మారి ప్రజలను అవస్థల పాల్జేస్తున్నాయి. అశ్వాపురం నుంచి గొందిగూడెం వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారి వర్షపు నీరు నిలిచి వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది.

గుంతలు పూడ్చరూ..

బూర్గంపాడు: మండల పరిధిలోని ప్రధాన రహదారులు గుంతలమయమై.. అధ్వానంగా మారాయి. మోరంపల్లిబంజర, సంజీవరెడ్డిపాలెం, బూర్గంపాడు, సారపాక రహదారి గుంతల మయంగా మారింది. అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.


చెరువును తలపిస్తున్న తుమ్మలచెరువు రహదారి


బురదమయమైన రహదారి


మల్లెమడుగు రహదారి దుస్థితి


బురదమయమైన రహదారి.. పందుల సంచారం

వనదేవతలను దర్శించుకున్న సత్యవతి

తాడ్వాయి (జయశంకర్‌జిల్లా) : జయశంకర్ జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారంలో గల సమ్మక్క-సారలమ్మ వనదేవతలను ఆదివారం భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకురాలు కుంజా సత్యవతి దర్శించుకుని మొక్కులు సమర్పించారు. తొలుత ఆమెకు పూజారులు, అధికారులు డోలువాయిద్యాలతో స్వాగతం పలికారు. దేవతల గద్దెలపై పసుపు, కుంకుమలు, బెల్లం(బంగారం) సమర్పించిన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు ఆమెకు అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దేవతల ప్రాంగణంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఆమెవెంట స్థానిక బీజేపీ నాయకులు జంగ హనుమంతరెడ్డి, రవీందర్‌రెడ్డి, ధర్మ, గోవిందరావుపేట జడ్పీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి, తదితరులు ఉన్నారు.


సత్యవతిని సన్మానిస్తున్న దృశ్యం

ఎంపీ సీతారాంనాయక్ జన్మదిన వేడుకలు

భద్రాచలంటౌన్: భద్రాచలం టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఎంపీ సీతారాంనాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మానె రామకృష్ణ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగు జాడల్లో నడుస్తూ వారి ఆదేశాల మేరకు అభివృద్ధే ధ్యేయంగా ఎంపీ సీతారాంనాయక్ పని చేస్తున్నారన్నారు. భద్రాచలంలో సోలార్ లైట్లు, రోడ్లు ఎంపీ నిధుల నుంచే ఏర్పాటయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తిప్పన సిద్దులు, శేశం భాస్కర్, మండల కార్యదర్శి చింతడి చిట్టిబాబు, సర్పంచ్ భుక్యా శ్వేత, నాయకులు సీతామహాలక్ష్మి, సమ్మయ్య, మామిడి పుల్లారావు, వీబీ చారి, చింతాడి రామకృష్ణ, అంబటి కృష్ణ, వినోద్ పాల్గొన్నారు.


వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

సీఐపై చర్యలు తీసుకోవాలంటూ..

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమం: రేగా

పినపాక: సెటిల్‌మెంట్ల సీఐని సాగనంపాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తెలిపారు. ఆదిఆవారం ఆయన పినపాకలో విలేకరులతో మాట్లాడారు. సీఐ జయపాల్ అవినీతి అక్రమాలపై తమ వద్ద పూర్తి ఆధారాలున్నాయని అన్నారు. ఈ నెల 24న పోలీసు స్టేషన్, 26న డీఎస్పీ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామన్నారు. 28న జిల్లా వ్యాప్తంగా కార్యకర్తలను తరలించి కొత్తగూడెంలో ఎస్పీ ఆఫీసు ముట్టడించనున్నట్లు రేగా తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు భద్రయ్య, బొలిశెట్టి నర్సింహారావు, రవిశేఖర్ వర్మ, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రేగా

'నిరుపేద కార్మికులను ఆదుకోవాలి'

భద్రాచలంటౌన్: అధిక ధరలతో నిరుపేద సామాన్యులపై అధిక భారం పడుతుందని నిరుపేద కార్మికులను ప్రభుత్వాలు ఆదుకోవాలని భద్రాద్రి రెవెన్యూ డివిజన్ ప్రజా పరిరక్షణ హక్కుల సమితి అధ్యక్షులు పసుపులేటి నాగబాబు, ప్రధాన కార్యదర్శి పిలకా రాము అన్నారు. ఆదివారం పట్టణంలోని పాత మార్కెట్ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు ఎత్తి వేయడం వల్ల అధిక భారం పడుతుందన్నారు. మార్కెట్లో టమాట, ఉల్లిపాయ, బియ్యం, కొత్తిమీర అనేక కూరగాయలు, బియ్యం కొనే పరిస్థితి దుర్లభంగా ఉందన్నారు. నాయకులు మారేడు శివాజీ, రౌతు కృష్ణ, పి శ్రీకాంతరెడ్డి, కొల్లు రవి, కాపుల నవీన్, వెంకటేశ్వరరావు, ఝూన్సీలక్ష్మి, సమ్మక్క, ఎన్.నీరజ పాల్గొన్నారు.

'విద్రోహ దినం' గోడ పత్రికల ఆవిష్కరణ

భద్రాచలంటౌన్: భద్రాచలంలోని ఐటీడీఏ ప్రాంగణంలో ఆదివారం పెన్షన్ విద్రోహ దినం గోడ పత్రికలను ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పె న్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. సెప్టెంబరు 1న పెన్షను విద్రోహదినంగా పాటించాలన్నారు. సెప్టెంబరు ఒకటిన ఉపాధ్యాయులందరు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలపాలని, జిల్లా కేంద్రాల్లో జరిగే ధర్నాలలో పాల్గొ నాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఐ.జపాన్‌రావు, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.రాజు, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం.రామాచారి, వివిధ సంఘాల నేతలు పాపారావు, వెంకటేశ్వర్లు, రాజు పాల్గొన్నారు.

రేపటినుంచి సహకార సంఘాల ఎన్నికలు

భద్రాచలంటౌన్: భద్రాచలం ఎంపీడీవో కార్యాలయంలో సహకార సంఘాలకు మంగళవారం నుంచి రెండు రోజుల పాటు ఆయా సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్టు లేబర్ కాంట్రాక్టు సహకార సంఘం ఆడిటర్, జూనియర్ ఇన్స్‌పెక్టరు జె.సోమయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరు ఆదేశాల మేరకు ఈ నెల 22, 23 తేదీల్లో ఈ ఎన్నికలు నిర్వహించతలపెట్టినట్లు తెలిపారు.ఇందుకు సంబంధించిన ప్రణాళిక తయారుచేసినట్టు ఆయన పేర్కొన్నారు. 22న ఆదిలక్ష్మి వడ్డెర సంఘం, సీతారామ బీడీ లీవ్స్ కనెక్షన్ సంఘాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. ఈ ఎన్నికలకు అధికారులుగా ఆడిటర్ జి.ఉషా, జె.సోమయ్య వ్యవహరిస్తారని తెలిపారు. 23న కనకదుర్గ హరిజన లేబర్ కాంట్రాక్టు, కల్యాణి వడ్డెర సంఘాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు.


విగ్రహాన్ని తయారుచేస్తున్న కృష్ణ, రాము తదితరులు

మట్టి గణపతే నమః

- భద్రాద్రి జిల్లా కేంద్రంలో 12 అడుగుల మట్టి గణపయ్య
- పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించిన యువత

కొత్తగూడెం సాంస్కృతికం: పర్యావరణ పరిరక్షణకు మేము సైతం అంటూ నడుం బిగించారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన లేపాక్షి రోడ్‌లోని శ్రీవిజయవిఘ్నేశ్వర ఉత్సవ నిర్వహక కమిటీ సభ్యులు. ఇందుకోసం ప్రతి సంవత్సరం ఏర్పాటుచేసే ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో చేసిన గణపతి విగ్రహానికి స్వస్తి చెప్పి మట్టితో చేసిన మట్టివిగ్రహాన్ని తయారు చేసి ప్రత్యేక పూజలు చేసేందుకు నడుం బిగించారు. సమీప ప్రాంతాల్లోని చెరువుల వద్దనుంచి నల్లరేగడి మట్టిని సేకరించి 12అడుగుల మట్టి విగ్రహాన్ని తయారు చేసి పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఇదే భారీ మట్టి గణపయ్యగా ఉత్సవ నిర్వాహకులు పేర్కొంటున్నారు. మట్టిగణపయ్యను పూజించటం ద్వారా భక్తిభావం... ముక్తిదాయకం లభించటంతో పాటు జల, వాయు కాలుష్యాన్ని అరికట్టవచ్చని అంటున్నారు. పర్యావరణ పరిరక్ష కృషిచేస్తున్న ఉత్సవ కమిటి నిర్వాహకులు అందిరికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు.

తయారీకి 25 రోజులు శ్రమించాం...

బరిగెల కృష్ణ, మట్టి విగ్రహాన్ని తయారీదారుడు, కొత్తగూడెం

12 అడుగుల మట్టి గణపయ్యను తయారు చేయడానికి సుమారు 25రోజుల పట్టిందని మరో రెండు రోజుల్లో సహజ సిద్ద రంగులతో పూర్తిస్థాయిలో తీర్చిదిద్దనున్నాం. మట్టిగణపతిని తయారు చేసేందుకు పొడెం రాము, ఉత్సవ కమిటి సహకారంతో లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని హేమచంద్రాపురం ప్రాంతంలోని చెరువునుంచి రేగడి మిట్టిని తెచ్చి తయారు చేసాము. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతి విగ్రహాలను గత 10 సంవత్సరాలను నుంచి తయారు చేస్తున్నాను. ఇప్పటివరకు తయారు చేసిన మట్టి గణపతిల్లో ఇదే భారీ విగ్రహం. మట్టి విగ్రహం ద్వారా కాలుష్య నివారణే కాకుండా పూజా ఫలం సిద్ధిస్తుంది.

మట్టి విగ్రహాల తయారీపై పోటీలు

- ప్రతీ పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు
- డీఈవో హయగ్రీవచారి

కొత్తగూడెం అర్బన్: పర్యావరణ పరిరక్షణలో భాగంగా నేషనల్ గ్రీన్‌కోర్ ఆధ్వర్యంలో పాల్వంచ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో ఈ నెల 23న ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల విద్యార్థులకు మట్టి తో వినాయక విగ్రహాల తయారీపై పోటీలు నిర్వహిస్తున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారి ఎన్‌సీహెచ్ హగ్రీవచారి ఓ ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెం, పాల్వంచ, ములకలపల్లి, బూర్గంపాడు మండలాలకు చెందిన విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనడానికి అర్హులు. తాము సొంతంగా మట్టితో చేసిన విగ్రహాలను కూడా తీసుకువచ్చి ఈ ప్రదర్శనలో పాల్గొనవచ్చు. పోటీల నిర్వహణ కేంద్రం వద్ద కూడా తయారు చేయవచ్చు. మట్టి, సహజ రంగులు మాత్రమే వినియోగించాలి. వివరాల కోసం 9247296012 సెల్ నెంబరును సంప్రదించాలని డీఈవో సూచించారు. విజేతలకు సర్టిఫికెట్స్‌తోపాటు బహుమతులు కూడా అందజేస్తారని తెలిపారు. ఈ నెల 23న ఉదయం 10గంటలకు ఈ పోటీలు ప్రారంభమవుతాయి. ముందుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

ముగిసిన బోనాల జాతర

శ్రావణ చివరి ఆదివారం
ఆలయాల వద్ద భక్తుల సందడి


జూలూరుపాడు మండలం కాకర్లలో బోనాలతో మహిళలు


కాకర్లలో పెద్దమ్మతల్లికి మొక్కులు చెల్లిస్తున్న మహిళలు



జిల్లాలో బోనాల జాతర ఆదివారంతో ముగిసింది. శ్రావణమాసం చివరి ఆదివారం కావడంతో భక్తులు పెద్దఎత్తున బోనాలతో అమ్మవారి ఆలయానికి ఊరేగింపుగా తరలివెళ్లారు. డప్పు వాయిద్యాలతో గ్రూపులు, గ్రూపులుగా తరలివెళ్లి తల్లికి బోనాల మొక్కు చెల్లించారు. పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, గాజులు, చీరలు అమ్మకు సమర్పించి తమ కుటుంబాన్ని సల్లంగా చూడమని వేడుకున్నారు. చివరివారం కావడంతో ఆలయాలు భక్తులతో నిండిపోయాయి. భద్రాచలం, కొత్తగూడెం, పాల్వంచ, దమ్మపేట, అశ్వారావుపేట, ఖమ్మం నగరంలో పలుచోట్ల ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాల్లో పూజలు జరిపి బోనాలు సమర్పించారు.




ఖమ్మంలో అమ్మవారికి మొక్కులు చెల్లిస్తున్న భక్తులు


అశ్వారావుపేట మండలం వినాయకపురం ముత్యాలమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


బూర్గంపాడు మండలంలో భక్తుల పూనకాలు


కొత్తగూడెంలో పోతురాజు వద్ద మొక్కులు చెల్లించుకుంటున్న భక్త జనం


పాల్వంచలో బోనాలతో అమ్మవారి ఆలయానికి వస్తున్న భక్తులు


ఖమ్మం నగరంలో...

కాదేదీ కల్తీకి అనర్హం



- నిత్యావసరాలే టార్గెట్
- భారీగా వెనకేసుకుంటున్న అక్రమార్కులు
- వెన్నుదన్నుగా నిలుస్తున్న కాటేదాన్ ముఠా
- ఆహార తనిఖీ శాఖను వేధిస్తున్న సిబ్బంది కొరత
- ఇరు జిల్లాలకు ఒకే ఒక్క అధికారి


ఖమ్మంలో కల్తీ పదార్థాలతో తయారు చేస్తున్న కారా, బూంది

కొత్తగూడెంక్రైం: తాగేనీరు.. తినే తిండి.. అన్ని కల్తీ.. అంతటా కల్తీ. ఇందు గలదు అందు లేదనే సదేహం వలదు. ఏ పదార్థాన్ని చూసినా కల్తీనే.. ఇటీవల ఇరు జిల్లాలో కల్తీ పదార్థాలు తయారీ వెలుగు చూస్తున్న తీరు విస్మయానికి గురి చేస్తోంది. అల్లం, వెల్లుల్లి పేస్ట్‌లో అరటి తొక్కల గుజ్జు.. తాలు మిరపకాయలతో కారం.. పనికిరాని దినుసుల నుంచి కారా, బూందీ.. ఇలా చెప్పుకొంటూ పోతే కోకొల్లలు. అడ్డదారుల్లో కాసులు సంపాదించాలని అక్రమార్కుల యత్నం.. అధికారుల నిర్లక్ష్యం వెరసి ప్రజారోగ్యాన్ని గాలిలో దీపం చేస్తున్నాయి.

నిత్యావసరాలే టార్గెట్

దైనందిన జీవితంలో ఉదయం లేచి తాగే నీటి నుంచి రాత్రి తినే భోజనం వరకు నిత్యావసరాలతోనే పని. గతంతో పోలిస్తే మనిషిలో ఆరోగ్య స్పృహ పెరగడంతో మినరల్ వాటర్‌ను తాగేందుకు ఇష్టపడుతున్నాడు. కానీ తాగే వాటర్ మినరల్ అంటే లేదనే సమాధానం వస్తుంది. తాగునీటి శుద్ధికి నాసిరకమైన పదార్థాలను వినియోగిస్తున్నారు. ఆ నీటిని తాగితే కొత్త రోగాలు పుట్టుకొస్తున్నాయి. ఇటీవల ఇరు జిల్లాల్లో కలరా కేసులు వెలుగు చూస్తుండటం ఇందుకు తార్కాణం.

టీ పౌడర్‌లో గసగసాల పొడి..

దైనందిన జీవితంలో టీ, కాఫీ తాగనిదే ఏ పనిచేయలేం. కానీ ఇక్కడే అక్రమార్కులు కాసుల సంపాదించే యత్నానికి తెరదీశారు. పేరొందిన బ్రాండ్ల లేబుళ్లు తయారు చేసి ఒక వంతు టీపౌడర్ మూడొంతులు గసగసాల పొడి కలిపి ప్యాక్ చేసే అసలు అనేలా భ్రమ కల్పిస్తున్నారు. తక్కువ ధరకు దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. ఇదే తరహాలో అల్లం వెల్లుల్లి పేస్ట్, పసుపు, కారం తయారు చేస్తున్నారు. టాస్క్‌ఫోర్స్ దాడులు ముమ్మరం చేయడంతో ఇటీవల ఖమ్మం జిల్లా మధిర, ముదిగొండలో అక్రమార్కులు తాము తయారు చేసిన కల్తీ కారంపొడి బస్తాలను రోడ్ల పక్కన పడేయడం గమనార్హం.

రూ. కోట్ల వ్యాపారం....

ఇరుజిల్లాల్లో నిత్యావసరాల వినియోగం ఎక్కువగా ఉంటోంది. వీటి విలువ రూ.కోట్లల్లో ఉంటుంది. చేసేది కల్తీ పదార్థాల తయారీ.. ధర తక్కువ అని చెప్పినా ప్రజలు కొనరు కాబట్టి.. పేరొందిన బ్రాండ్ల కవర్లు తయారు చేసి అందులో ప్యాక్ చేసి విక్రయిస్తున్నారు. అక్రమార్కుల కల్తీ వ్యాపార దక్షతను చూసి అధికారులే నివ్వెరపోతున్నారని సమాచారం. కొత్తగూడెంలో రైటర్‌బస్తీ.. కూలీలైన్ ఏరియా, గాజులరాజాం బస్తీలో నాసిరకమైన పసుపు కొమ్ములతో పసుపును తయారు చేస్తున్నారు. దీనిని ఇతర జిల్లాలకు సరఫరా చేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నప్పుడు అధికారులు దాడులు చేశారు. జరిమానా విధించారు. ఆ తర్వాత అధికారులు పట్టించుకోవడం మానేశారు. వ్యాపారం మళ్లీ ప్రారంభమైంది.

సమాంతర వ్యవస్థలు..

కల్తీ వెనుక పెద్ద ముఠాలే పనిచేస్తున్నట్టు తెలుస్తోంది. హైదరాబాద్‌లోని కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలోని బడా వ్యక్తులు తెరవెనుక మంత్రాంగం నడిపిస్తున్నట్టు సమాచారం. కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో ఇటీవల కల్తీ పదార్థాల తయారీ వెలుగు చూడటం ఇందుకు ప్రబల నిదర్శనం. కాటేదాన్‌లో అధికారులు దాడులు ముమ్మరం చేయడంతో తమ కల్తీ సామ్రాజ్యాన్ని ఇతర ప్రాంతాలకు విస్తరిస్తున్నట్టు తెలియవచ్చింది.

హోటళ్లు, రెస్టారెంట్లలో ఘోరం..

రెండు నెలల క్రితం ఆహార తనిఖీ శాఖ అధికారులు ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలో విస్తృతంగా తనిఖీలు చేశారు. ఈసందర్భంగా పలు హోటళ్లు, బేకరీల్లో కాలం చెల్లిన పదార్థాలు, రోజుల కొద్దీ నిల్వ ఉన్న మాంసాన్ని వంటల తయారీలో వినియోగిస్తున్నట్టు గుర్తించారు. నమూనాలను సేకరించి కేసులు నమోదు చేశారు. జరిమానా విధించారు. అంతటితోనే చేతులు దులుపుకొన్నారు. సీన్ కట్ చేస్తే యథాతథంగా వ్యాపారం చేస్తున్నారు.

ఆరోగ్యంపై దుష్ప్రభావాలు..

బజ్జీల బండ్లు,ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో కల్తీ పదార్థాల వినియోగం ఎక్కువగా ఉంటోంది. తక్కువ ధరకు లభించే కారం, అల్లం వెల్లుల్లి పేస్ట్, పామాయిల్‌ను వినియోగిస్తున్నారు. ఒక తినుబండారానికి వినియోగించిన నూనెను ఇంకో పదార్థం తయారీకి వాడకూడదు. కానీ వీటిని నిర్వాహకులు పట్టించుకోవడం లేదు. పైగా ఆహార పదార్థాల తయారీలో శుభ్రత పాటించడం లేదు. అవురావురుమంటూ తింటున్న ప్రజలకు ఆరోగ్య సమస్యలు తప్పడం లేదు.

రెండు జిల్లాలకు ఒకేఒక్కడు

ఇరు జిల్లాల్లో వందల సంఖ్యలో పెద్ద హోటళ్లు, రెస్టారెంట్లు, వేలకొలది చిన్న హోటళ్లున్నాయి. వీటిలో తనిఖీ చేసేందుకు ఇరు జిల్లాలకు ఒకేఒక్క అధికారి ఉండటం గమనార్హం. ఈ అధికారి ప్రతి నెలా 12 తనిఖీలు చేసి ప్రభుత్వానికి నివేదిక పంపించాలి. వాటిలో నాణ్యత లోపిస్తే కేసులు నమోదు చేయాలి. ఆ తరువాత కేసులకు సంబంధించి దస్త్రాలు తయారు చేసుకొంటూ కోర్టు చుట్టూ వాయిదాలకు తిరగాలి. ఆయన ఒక్కడే ఇరు జిల్లాల బాధ్యతలు ఎలా నిర్వర్తిస్తారో అదికారులకే తెలియాలి.


ఫాస్ట్‌ఫుడ్ సెంటర్

ప్రజారోగ్యశాఖ ఖాళీ

కొత్తగూడెంలో నాలుగు మునిసిపాలిటీలు, ఖమ్మం నగరపాలకం, మధిర మునిసిపాలిటీలో ప్రజారోగ్యశాఖ ఖాళీగా ఉంది. ముఖ్యంగా ఖమ్మం కార్పొరేషన్‌లో ప్రజారోగ్య శాఖ విభాగంలో ఉండాల్సిన వైద్యుడు లేకపోవడం ప్రధానలోపం. గతంలో పాలకవర్గ సమావేశంలో వైద్యుడిని నియమించాలని, అలా కాని పక్షంలో డిప్యూటేషన్‌పై అయినా నియమించాలని డిమాండ్ వ్యక్తమయినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. హోటళ్లల్లో పరిశుభ్రత పాటించకపోయినా, రోడ్డు పక్కనే పదార్థాలను వండి అందిస్తునప్పటికీ ఏమి చేయలేని స్థితిలో ఆ శాఖ ఉంది.

మాంసం మంచిదేనా?

ఇరుజిల్లాలో మాంసం విక్రయాలు రోజూ జోరుగా సాగుతాయి. మరిలొట్టలేసుకునే మాంసం మంచిదేనా అంటే కాదు అనే సమాధానం వస్తోంది. మాంసం విక్రయ దుకాణాల్లో జీవాలను వధించేప్పుడు దాని ఆరోగ్యపరిస్థితిని పశువైద్యుడు పరిశీలించాలి. అతడు ధ్రువీకరించాకే దాన్నికోయాలి. కానీ ఇరు జిల్లాల్లో ఈ నిబంధన అమలు కావడం లేదు. అసలు వధశాలల్లో పశువైద్యులే లేరు. ఫలితంగా రోగాల బారిన పడిన జీవాల మాంసమే దిక్కువుతోంది.

ఇరు జిల్లాల్లో ఇలా..

భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో 300 వరకు పెద్ద హోటళ్లు రెస్టారెంట్లు ఉన్నాయి. చిన్నాచితకా హోటళ్లయితే వేలసంఖ్యలో ఉంటాయి. వీటిల్లో సాగే వ్యాపారం రూ. కోట్లల్లో ఉంటుంది. ఆహార తనిఖీ అధికారులు ఇరు జిల్లాల్లో ప్రతి నెలా 12 కేసులు నమోదు చేయాలి. కానీ వాస్తవంగా చేస్తున్నది 6 నుంచి ఏడు కేసులే. ఇందుకు కారణం సిబ్బంది కొరత. గతేడాది రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆహార తనిఖీ శాఖను బలోపేతం చేయాలని, ఇందుకు సిబ్బందిని విరివిగా నియమించుకోవాలని ప్రభుత్వాన్ని తలంటినా తీసుకున్న చర్యలు దాదాపు శూన్యం. ఇరు జిల్లాలకే ఒకేఒక్క ఆహార తనిఖీ అధికారి ఉన్నారంటే పరిస్థితి ఎలా ఉంటుందో అవగతం చేసుకోవచ్చు.


ఇలాంటి బిర్యానీల్లోనూ కల్తీ వంట తయారీ పదార్థాలు వాడుతున్నారన్న అనుమానాలున్నాయి...

ఘనంగా బోనాలు సమర్పించిన భక్తులు

బూర్గంపాడు: బూర్గంపాడు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం శ్రావణమాసం ముగింపు సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలోని గొమ్మూరు కాలనీలో భక్తులు పూనకాలతో ఊగిపోయారు. అనంతరం బొడ్డురాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాడి పంటలతో అంతా సమృద్ధిగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి బోనాలతో తరలివచ్చిన ప్రజలతో సందడి నెలకొంది.

సినిమాలు

మణుగూరు

- సత్యభాస్కర — జయజానకి నాయక
- సీతారామ — ఫిదా

మణుగూరు మండల అధికారుల సమాచారం

తహసీల్దార్	9849 906092
ఎంపీడీవో	9440 906948
ఎంఈవో	9440 890114
వ్యవసాయాధికారి	7288 894259
డీఎస్పీ	9440 795326
సీఐ	9440 795327
ఎక్సైజ్ సీఐ	9440 902685
విద్యుత్ ఏడీఈ	9440 811536
విద్యుత్ ఏఈ	9440 811555
ఇరిగేషన్ ఏఈ	9701 362564
పీఆర్ ఏఈ	9492 960748
టెలికం ఏఈ	9440 326999
వైద్యాధికారి	9550 791319
పశువైద్యాధికారి	9866 341589
ఆర్టీసీ డీఎం	7382 825963
ఐకేపీ ఏపీఎం	9704 789728

'ప్రత్యామ్నాయం'పై ట్రాఫికర్'

● సింగిల్ రోడ్డుపై వాహన చోదకుల అవస్థలు ● పట్టించుకోని అధికారులు

మణుగూరు: ప్రత్యామ్నాయ రహదారిపై రోజురోజుకూ ట్రాఫిక్ పాట్లు పెరిగిపోతున్నాయి. మణుగూరు పట్టణంలోని కోడిపుంజుల వాగు బ్రిడ్జి కుంగిపోవడంతో నూతన బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలయ్యాయి. అప్పటి వరకు ప్రయాణికులకు కొంత ఇబ్బంది తగ్గించేందుకు అధికారులు వేసిన ప్రత్యామ్నాయ రహదారి వాహనాల రాకపోకలకు ఏ మాత్రం సరిపోక పోవడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మణుగురు సాయిబాబా ఆలయం పక్క నుంచి ఉన్న సింగిల్ రోడ్డు మీదుగా ఈ ప్రత్యామ్నాయ రహదారిని ఏర్పాటుచేశారు. ఇది కూడా కొంత వరకు సింగిల్ సీసీ రోడ్డు, ఆ తర్వాత ఉన్న మట్టి రోడ్డు గుంతలమయంగా ఉండటం.. సింగిల్ రోడ్డు కావడంతో ట్రాఫిక్ జామ్ అవుతోంది. దీంతో వాహన చోదకులు చాలా సమయం నిరీక్షించాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. కాగా అంబేద్కర్ సెంటర్ మీదుగా కూనవరం రైల్వే గేట్ నుంచి వెళ్తే సుమారు ఆరు కిలోమీటర్ల దూరం పెరుగుతుండటంతో అందరూ ఈ ప్రత్యామ్నాయ మార్గాన్నే ఆశ్రయిస్తున్నారు. అందరూ ఈ రోడ్డుపైనే ప్రయాణిస్తుండటంతో వామనాల రద్దీ పెరుగుతోంది. ప్రధానంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, ట్రాలీలు వంటి చిన్న వాహనాలు మాత్రమే ఈ మార్గం గుండా వెళ్లే అవకాశం ఉంది. అయినా రోడ్డు సరిపోవడం లేదు. దీంతో వాహనచోదకులకు ఇబ్బందులు తప్పడం లేదు. అటు నుంచి ఓ వాహనం వస్తే ఇటు నుంచి వెళ్లే వాహనం రోడ్డు దిగాల్సిందే. కానీ రోడ్డు దిగేందుకు కూడా అవకాశం లేని ప్రాంతాల్లో వాహన చోదకులు నానా అవస్థలు పడుతున్నారు. కోడిపుంజుల వాగు బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావాలంటే కనీసం ఆరు నెలలు పట్టే అవకాశం ఉంది. అంతదాకా పరిస్థితి ఇలానే ఉంటుందా అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలంటే కోడి పుంజుల వాగుపై మరో ప్రాంతంలో కూడా పెద్ద తూరుల వేసి మరో మార్గం ఏర్పాటు చేస్తే బాగుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒకటి వెళ్లేందుకు.. మరొకటి వచ్చేందుకు వినియోగిస్తే తప్ప ఈ ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.



ఇరుకైన రోడ్డు ప్రయాణం ఇలా...



రోజూ ఈ కష్టాలు తప్పడం లేదు

'బొగత'కు పర్యాటకుల తాకిడి

వాజేడు,(జయశంకర్‌జిల్లా): వాజేడు మండలంలోని చీకుపల్లి అటవీప్రాంతంలో గల బొగత జలపాతం అందాలు పర్యాటకులను ఆహ్లాదపరుస్తోంది. నయాగారకు ఏ మాత్రం తీసిపోని విధంగా జలపాతం జలధారలు ఎగసిపడుతున్నాయి. జలపాతం అందాలు రోజురోజుకూ రెట్టింపై ప్రకృతి ప్రేమికులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు జలపాతం ఉవ్వెత్తున ప్రవహిస్తోంది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర కొండలను దాటుకుంటూ నల్లందేవీవాగు మీదుగా బొగత వద్దకు వరద నీరు చేరి 50 అడుగుల ఎత్తు నుంచి జలధారలు ఎగిసిపడుతుండటం చూపరులను ఆకర్షిస్తోంది. బొగత అందాలను చూసేందుకు పర్యాటకులు వేలసంఖ్యలో తరలివస్తున్నారు. శని, ఆదివారాల్లో సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉంది.

నిండుకుండలా 'పాలెంవాగు'

వెంకటాపురం: ఎగువ ప్రాంతంలోని ఛత్తీస్‌గడ్‌తోపాటు పాలెంవాగు ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టు రిజర్వాయర్‌లోకి పూర్తిస్థాయిలో నీటిమట్టం చేరుకుంది. ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షాలకు ఆదివారం వెంకటాపురం మండలంలో 36.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. పాలెం వాగు ప్రాజెక్టు రిజర్వాయర్‌లోకి భారీగా వ ద నీరు వచ్చి చేరడంతో ప్రాజెక్టు స్పిల్‌వేపై గేట్లు ఏర్పాటు చేయాల్సిన ప్రాంతం నుంచి అలుగుపోస్తోంది. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 3169 క్యూసెక్కులు కాగా 125 మీటర్లలో నిల్వ ఉందని ప్రాజెక్టు జేఈ వలీంమహ్మద్ తెలిపారు.



జలపాతంలో పర్యాటకులు

తుమ్మలకు టీడీపీ నేతల పరామర్శ



తుమ్మలతో టీడీపీ నేతలు

గుండాల: రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును ఆదివారం గుండాలకు చెందిన పలువురు టీడీపీ నాయకులు పరామర్శించారు. హైదరాబాద్‌లోని ఆయన నివాస గృహంలో కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుండాల టీడీపీ నేతలు ఎస్‌కే. సంధాని, ఇల్లెందుల నర్సింహరావు, అప్పారావు, సారంగపాణి, తోలెం పెదబుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

దొంగల హల్‌చల్..



● వరుస చోరీలతో ప్రజల బెంబేలు ● కానరాని పెట్రోలింగ్

కరకగూడెం: కరకగూడెం మండలంలో దొంగలు హల్‌చల్ చేస్తున్నారు. వరుస దొంగతనాలతో ప్రజలు భీతిల్లుతున్నారు. పాల్పడుతున్నారు. ఏ రోజు దొంగలు పడతారనే భయంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. మండల కేంద్రంలోనే పోలీసు స్టేషన్ ఉన్నప్పటికీ వరుస దొంగతనాలు అరికట్టే పరిస్థితి లేదని ప్రజలు వాపోతున్నారు. గత నెలలో భట్టుపల్లిలో ఓ దుకాణంలో అర్ధరాత్రి గుర్తు తెలియని దొంగలు యజమానిని కొట్టి డబ్బులు ఎత్తుకెళ్లారు. మండల పరిధిలోని కల్వలనాగారం గ్రామం కొంపెల్లి శివయ్య ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో మెడలో నాలుగు తులాల తాడును లాక్కుని పారిపోయారు. ఒక విలేకరి బైక్ ఎత్తుకెళ్లారు. చీరమళ్ల గ్రామంలో రాత్రి సమయంలో నిద్రిస్తున్న మహిళ మెడలోనుంచి మూడు తులాల బంగార తాడు, చిన్న పిల్ల కాళ్ల పట్టీలు ఎత్తుకెళ్లారు. పద్మాపురం గ్రామంలో పోగు కృష్ణ ఇంట్లో ఉన్న బైక్ ఎత్తుకెళ్లారు. ఇలా వరుస దొంగతనాలు జరుగుతున్నప్పటికీ దొంగలను పట్టుకోవటంలో పోలీసు శాఖ అధికారులు మాత్రం విఫలమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వరుస చోరీలతో తాము భీతిల్లుతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళ పెట్రోలింగ్ లేకపోవడం వల్లనే దొంగల సంచారం ఎక్కువైందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఏదైనా సంఘటన జరిగినప్పుడు కొన్ని రోజుల పాటు.. పెట్రోలింగ్ చేసి.. ఆ తరువాత పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా చోరీల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

విజిటింగ్ ఎమ్మెల్యేను కాదు

- ఉద్యమ నాయకులకే పదవుల కేటాయింపు
- 'ఆంధ్రజ్యోతి' పెన్‌షాట్‌లో ఎమ్మెల్యే జలగం వెంకటరావు

(ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం)

రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, నాకు ఎలాంటి వ్యక్తిగత విభేదాలు లేవు. ఇతర పార్టీల నుంచి వచ్చాం. ఎవరి పంథా వారిదని' ఎమ్మెల్యే జలగం వెంకటరావు పేర్కొన్నారు. ఆంధ్రజ్యోతి పెన్‌షాట్‌లో పలు ఆసక్తికర ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. వివరాలు ఆయన మాటల్లోనే..



ఆంధ్రజ్యోతి: విజిటింగ్ ఎమ్మెల్యేగా ఉంటున్నారనే ఆరోపణలున్నాయి?

ఎమ్మెల్యే: కొత్తగూడెం అభివృద్ధికి దీర్ఘకాలిక ప్రణాళికలున్నాయి. ఎవరేమనుకున్నా పర్వాలేదు. ప్రజాప్రతినిధి అంటే నియోజకవర్గాన్ని అంటిపెట్టుకుని ఉండాల్సిన అవసరం లేదు. వచ్చే ఎన్నికల్లో కూడా ఇక్కడి నుంచే పోటీ చేస్తా. నియోజకవర్గం మారుతున్నాననే ఆరోపణలు సత్యదూరం.

ఆంధ్రజ్యోతి: తుమ్మలకు, మీకు మధ్య కోల్డ్‌వార్ నడుస్తోందనే ప్రచారం ఉంది?

ఎమ్మెల్యే: తుమ్మలకు, నాకు ఎలాంటి వ్యక్తిగత విబేధాలులేవు. మొదటి నుంచి రాజకీయంగా మేము ప్రత్యర్థులమే. ఎవరి పంథా వారిదే.... ఎప్పుడు ప్రత్యర్థులుగానే ఉన్నాం. గతంలో వేర్వేరు పార్టీల నుంచి ఇద్దరం వచ్చి ఒకే పార్టీలో కొనసాగుతున్నాం. అభివృద్ధి విషయంలో ఎవరి పంథా వారిది. ఎవరి నిర్ణయాలు వారివి.

ఆంధ్రజ్యోతి: కోల్డ్‌వార్ లేనప్పుడు వేరే మంత్రులను ఎందుకు తీసుకొస్తున్నారు

ఎమ్మెల్యే: మంత్రులు వస్తే ఆ శాఖ సమస్యలను దృష్టికి తీసుకెళ్తాం. నిధులు రాబట్టి అభివృద్ధి చేస్తాం. ఇటీవల కొత్తగూడెనికి ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి వచ్చినపుడు కేవలం నియోజకవర్గంలో సమస్యలను ప్రస్తావించాం. ఏయే సమస్యలు, ఎలా పరిష్కరించుకోవాలో.. వాటిపైనే దృష్టిపెట్టాం.

ఆంధ్రజ్యోతి: కార్యకర్తలను పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి?

ఎమ్మెల్యే: అందరినీ కలుపుకొని వెళుతున్నాను. పార్టీ బలంగా ఉంది. ఇతర పార్టీల నాయకులు బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో అభివృద్ధి ఎందుకు జరగలేదు. అది అడిగే సమయం కూడా వస్తుంది. అడిగి తీరుతాం. ప్రస్తుతం మేము చేపట్టే పనుల్లో ఎలాంటి సమస్యలు ఉంటే తప్పకుండా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తాం. ఏకపక్షంగా వ్యవహరించడం, నేనే మోనార్క్ అని నేనకోవడం లేదు.

ఆంధ్రజ్యోతి: అనుకూలురైన కాంట్రాక్టర్లకే పనులు ఇస్తున్నారంటున్నారు?

ఎమ్మెల్యే: ఇష్టం వచ్చిన వారికి కాంట్రాక్టు పనులు అప్పగించడం కుదరదు. ప్రభుత్వ ఆదేశాలు, నిబంధనల ప్రకారం ఆయా శాఖల నిర్వహించే నామినేషన్ పద్ధతుల ద్వారా కాంట్రాక్టర్లకు పనులు కేటాయిస్తాం. నియోజకవర్గంలో నేను ఎవరికీ కాంట్రాక్ట్ పనులు తన సొంతంగా అప్పగించలేదు.

ఆంధ్రజ్యోతి: కొత్తగూడెం మున్సిపాలిటీ అధికారులు మీ కను సన్నల్లోనే నడుస్తోందనే ఆరోపణలున్నాయి కదా

ఎమ్మెల్యే: ప్రజాప్రతినిధులకు ఒక పరిధి ఉంటుంది. ఆ పరిధి దాటకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉంటుంది. ప్రజా ప్రతినిధులకు పరిమిత అధికారాలు ఉంటాయి. అధికారులు నా కనుసన్నల్లో నడుస్తున్నారనే ఆరోపణల్లో వాస్తవం లేదు.

ఆంధ్రజ్యోతి: జిల్లా కలెక్టరేట్ నిర్మాణ స్థలం విషయంలో మీకు, మిగతా వారికి ఎందుకు పొసగడం లేదు?

ఎమ్మెల్యే: జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఏర్పాటుకు గుర్తించిన నిర్మాణ స్థలంలో ప్రజా ప్రతినిధులతో ఎలాంటి విభేదాలులేవు. ఈ కార్యాలయ ఏర్పాటుకు సింగరేణి ప్రధాన కార్యాలయం పక్కనేఉన్న 60ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ప్రభుత్వానికి ప్రతిపాదించాం. ఆ ప్రాంతంలో కలెక్టరేట్ నిర్మిస్తే అభివృద్ధి జరగడంతోపాటు కలెక్టరేట్ కార్యాలయం కూడా ప్రజలకు అందుబాటులో ఉంటుంది.

ఆంధ్రజ్యోతి: ఉద్యమ నాయకులకు పదవులుఇవ్వడం లేదని ఆరోపణలున్నాయి కదా?

ఎమ్మెల్యే: ఉద్యమంలో పని చేసిన వారికి ప్రాధాన్యం ఇస్తున్నాం. చాలామంది లీగల్ కౌన్సిల్‌లో, మున్సిపాలిటీల్లో తగిన రీతిలో సముచిత స్థానం కల్పించాం. ఇందులో ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేదు.

ఆంధ్రజ్యోతి: వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గాన్ని వీడుతారనే ఆరోపణలున్నాయి కదా?

ఎమ్మెల్యే: నియోజకవర్గ అభివృద్ధికి శాశ్వత ప్రణాళికలు సిద్ధం చేసి పెట్టుకున్నాను. నా కంటూ ఒక ఏజెండా ఉది. ఒక బలమైన నాయకుడు నియోజకవర్గంలో ఉంటే కొంత మంది తప్పుడు ప్రచారాలు చేస్తారు. ఇది ఆ కోవ లోకే వస్తుంది.

ఆంధ్రజ్యోతి: విమానాశ్రయ, మైనింగ్ యూనివర్సిటీ పనులు మందకొడిగా సాగుతున్నాయి కదా?

ఎమ్మెల్యే: విమానాశ్రయ ఏర్పాటుకు అనుమతులు వచ్చాయి. మైనింగ్ యూనివర్సిటీ నిర్మాణం ప్రభుత్వం దృష్టిలో ఉంది. ఇప్పటికే పర్యాటక హోటల్ కూడా పనులు మొదలవుతున్నాయి. రెండేళ్లలో పూర్తిస్థాయిలో జరుగుతాయి. మైనింగ్ యూనివర్సిటీ విషయంపై అసెంబ్లీలో ప్రస్తావించాను.

'భద్రాద్రి' పై కమలం కన్ను!

పార్టీ బలోపేతం దిశగా కసరత్తు

భద్రాచలం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆవిర్భవించిన అనంతరం ఈ ప్రాంతంలో కమలనాథుల హడావుడి ఇటీవల కాలంలో పెరుగుతోంది. అందుకు అనుగుణంగా జిల్లాలోని భద్రాచలం, పినపాక, ఇల్లందు, అశ్వారావుపేట ఎస్టీ నియోజకవర్గాలపై దృష్టి కేంద్రికరించారు. గతంలో ఈ నియోజకవర్గాల్లో అంతంతమాత్రంగానే బీజేపీ తన ఉనికిని చాటుకుంది. కానీ కేంద్రంలో అధికారంలో ఉండటంతో మారుతున్న రాజకీయ పరిణామాల నేప థ్యంలో 2019 ఎన్నికలపై దృష్టి నిలిపినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే భద్రాచలం కేంద్రంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు నిర్వహించిన అనంతరం ఇటీవల జిల్లా కార్యవర్గ సమావేశాన్ని భద్రా ద్రి వేదికగా ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. గతంలో భద్రాచలంలో బీజేపీ కార్యకలాపాలు నామమాత్రంగా ఉండేవి. అయితే కేంద్రంలో ఆ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం రాష్ట్రంలో ఆ పార్టీని బలోపేతం చేసే దిశగా బీజేపీ జాతీయ అధ్యక్షులు అమిత్‌షా, కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు ప్రత్యేక దృష్టి సారించారు.

ఎస్సీ, ఎస్టీ నాయకులపై గురి

పార్టీని బలోపేతం చేసే దిశగా బీజేపీ చేపడుతున్న చర్యల్లో భాగంగా జిల్లాలో ఎస్సీ ఎస్టీ నాయకులను పార్టీలోకి తీసుకొనేందుకు దృష్టి సారిస్తోంది.జిల్లాలో నాలుగు ఎస్టీ నియోజకవర్గాలు ఉండటం, రాబోయే 2019లో జరిగే ఎన్నికల్లో తమ పార్టీ తరపున అభ్యర్థులను ముందుగానే సిద్ధం చేసి వ్యూహరచనకు జిల్లా నాయకత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే ఇటీవల వరంగల్‌లో జరిగిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో కేంద్ర మంత్రులు హన్స్‌రాజ్, బండారు దత్తాత్రేయ, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా. కె.లక్ష్మణ్ సమక్షంలో భద్రాచలం మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి దంపతులు కమలం గూటికి చేరారు. ఇటీవల ఇల్లెందు నియోజకవర్గలో ఆదివాసీ నాయకులు ముక్తి పుల్లయ్య చేరారు. ఇప్పటికే పినపాక నియోజకవర్గంలో ఉమ్మడి ఖమ్మం జడ్పీ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్యదొర కొనసాగుతున్నారు.

సంస్థాగత పటిష్ఠతతోనే..!

జిల్లాలో బీజేపీ సంస్థాగతంగా బలోపేతం అయితేనే 2019 ఎన్నికల నాటికి బరిలో నిలిచే అవకాశాలు ఉంటాయని ఆ పార్టీ నాయకులు బావిస్తున్నారు. తొలి నుంచి ఈ ప్రాంతంలో వామపక్షాలు, బీజేపీ, కాంగ్రెస్‌లకు బలమైన కేడర్ ఉండటంతో అవి గతంలో విజయం సాధించిన సందర్భాలు ఉన్నాయి. రాష్ట్రంలో అధికారటీఆర్ఎస్‌కు ఏకైక ప్రత్యామ్నాయం తామేనంటున్న కమలనాథులు అందుకు అవసరమైన సంస్థాగత బలాన్ని బూత్‌స్థాయి నుంచి నియోజకవర్గ, జిల్లాస్థాయి వరకు సిద్ధం చేసుకోవాలని వారు భావిస్తున్నారు. ఇటీవల భద్రాచలంలో జరిగిన విలేకరుల సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్పష్టం చేస్తూ పోడు భూములపై త్వరలోనే పోరాటానికి శ్రీకారం చుట్టనున్నట్లు వెల్లడించారు.

నాయకుల ప్రయత్నాలు ఫలించేనా..!

తొలిసారిగా జిల్లాస్థాయిలో నాలుగు ఎస్టీ అసెంబ్లీ స్థానాలపై గురి పెట్టిన కమలనాధులు అందుకు అనుగుణంగా చేపడుతున్న ప్రయత్నాలు ఏ మేరకు ఫలిస్తాయనేది వేచి చూడాల్సి ఉంది. బీజేపీ ఆశలు నెరవేరాలంటే ఆ పార్టీ మండల, గ్రామ కమిటీల నాయకులు క్యాడర్‌లో జవసత్వాలు నింపేందుకు పార్టీ అధిష్టానం చర్యలు చేపట్టాలి. దీంతో ఆర్థిక వనరులు సమకూర్చుకోవడం రాష్ట్రస్థాయిలో విశేష గుర్తింపు కలిగిన నాయకులతో పర్యటనలు, సమావేశాలు నిర్వహించి పార్టీ కేడర్‌లో జోష్ తేవాల్సి ఉంది.

మళ్లీ కల్యాణ లడ్డూ?

- ప్రసాద ప్రతిపాదిత ధరలను వెల్లడించిన దేవస్థానం
- పదిరోజుల్లో అభిప్రాయాలు వెల్లడించాలని భక్తులకు సూచన
- ఒకటి నుంచి అమలు చేస్తాం: దేవస్థానం ఈవో ప్రభాకర శ్రీనివాస్

భద్రాచలం: భద్రాచంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో మళ్లీ కల్యాణ లడ్డూ ప్రవేశపెట్టేందుకు దాదాపుగా రంగం సిద్ధమవుతోంది. 500గ్రాముల కల్యాణ లడ్డూ ప్రతిపాదిత ధర రూ.100గా, వంద గ్రాముల లడ్డూ ధర రూ.20గా ప్రతిపాదిస్తూ దేవస్థానం ఈవో కె.ప్రభాకర శ్రీనివాస్ నిర్ణయం తీసుకున్నారు. మార్కెట్లో పెరుగుతున్న ధరలు, జీఎస్టీ కారణంగా ఈ పెంపు తప్పనిసరి అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రతిపాదించిన ప్రసాదం బరువు ధరలపై సలహాలు, సూచనలు, అభ్యంతరాలు లిఖితపూర్వకంగా పది రోజుల్లోపు దేవస్థానం కార్యాలయానికి అందజేయాలని భక్తులను ఆయన కోరారు.

కల్యాణ లడ్డూ విక్రయాల నిలిపివేతపై తొలి నుంచి విమర్శలే

భద్రాద్రి దేవస్థానంలో కల్యాణ లడ్డూ విక్రయాలు నిలిపివేతపై భక్తుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. 400 గ్రాముల లడ్డూ రూ.50కి గతంలో విక్రయించగా విక్రయాలతో నష్టం వస్తోందనే సాకుతో ముందస్తుగా ఎటువంటి సమాచారం ప్రకటన భక్తులకు జారీ చేయకుండా ఈవో నిలిపివేశారు. రూ.15 వంద గ్రాముల లడ్డూను 80 గ్రాములకు కుదించారు. వాస్తవానికి లడ్డూ ప్రసాద బరువు, ధరలు తగ్గించి పెంచే సమయంలో ముందస్తుగా భక్తుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టాలి. కాని ఇటువంటి కార్యక్రమాన్ని గతంలో నిర్వహించకుండానే దేవస్థానంలో వాటిలో మార్పులు చేశారు. ఈ విషయాలనే ప్రస్తావిస్తూ ఆంధ్రజ్యోతిలో కల్యాణ లడ్డూ నిలిపివేతపై కథనం సైతం వెలువడింది. ఇదిలా ఉండగా తాజాగా 400 గ్రాముల కల్యాణలడ్డూ స్థానంలో 500 గ్రాముల కల్యాణ లడ్డూను విక్రయించేందుకు నిర్ణయించి దాని ధరను రూ. 50నుంచి రూ.100కి పెంచుతూ ప్రతిపాదించారు. అలాగే చిన్న లడ్డూ ప్రసాదాన్ని 80గ్రాముల నుంచి వంద గ్రాములు చేస్తూ దాని ధరను రూ.20కి పెంచుతూ ప్రతిపాదించారు. భక్తుల నుంచి అభిప్రాయ సేకరణ పది రోజుల గడువు ముగిసిన అనంతరం పరిస్థితిని పరిశీలించి అనంతరం సానుకూల స్పందన వస్తే సెప్టెంబరు ఒకటి నుంచి ప్రకటించిన ధరలను అమలు చేయనున్నట్లు ఈవో వెల్లడించారు.

రామయ్య దర్శనానికి ఆంక్షలు

- గుర్తింపు కార్డు తప్పనిసరి
- మహిళ భక్తులతో సమావేశమైన ఈవో
- ప్రతీ నెలా రెన్యువల్ చేసుకోవాలంటూ సూచన

భద్రాచలం: రామ దర్శనం కావాలంటే ఆ మహిళ భక్తులకు గుర్తుంపుకార్డు కావా లి. ఇకపై ఆ మహిళ భక్తుల కోసం గుర్తిం పు కార్డులను జారీ చేయనున్నట్లు తెలు స్తోంది. ఆదివారం భద్రాచలంలోని సీతారామ చంద్రస్వామి దేవస్థానం ఈవో కె.ప్రభాకర శ్రీనివాస్ ఆలయంలో రామయ్యను దర్శించేందుకు రోజూ వచ్చే మహిళ భక్తులతో సమావేశమైనట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ క్రమంలో ఆయన రామాలయంలో ప్రవేశం, స్వామి వారి దర్శనం కావాలంటే గుర్తింపుకార్డు జారీ చేస్తామని సూచించినట్లు సమాచారం.గుర్తింపు కార్డులో భక్తులు వచ్చిన ప్రతిసారి లోపలికి పంపిన ఉద్యోగి సంతకం చేస్తారని తెలుస్తోంది. ఈ విధంగా నెల తరువాత మరోగుర్తింపు కార్డును జారీ చేస్తా మని, ప్రతినెలా గుర్తింపు కార్డును తీసు కోవాలని ఆయన వారికి సూచించినట్లు ప్రచారం సాగుతోంది. అయితే మహిళ భక్తులకు ఈవో గుర్తింపు కార్డులు జారీ చేస్తామని పేర్కొన్న క్రమంలో కొంత మంది భక్తులు వినివిస్తుపోయినట్లు తెలుస్తోంది. భద్రాద్రి రామాలయాన్ని నిర్మించిన భక్తరామదాసు శ్రీరంగం నుంచి ఐదు గోత్రాల వారిని స్వామి కైంకర్యం నిర్వహించేందుకు తీసుకువచ్చారు. వారి వారసులు తర తరాలుగా రామయ్య సేవలో తరిస్తున్నారు. కాగా వారి కుటుంబ సభ్యులు సైతం రామయ్య దర్శనం చేసుకోవాలంటే ఈ ఆంక్షలు తప్పడం లేదని తెలుస్తోంది. దీంతో రామదర్శనం చేసుకోవాలంటే గుర్తింపు కార్డు కావాలని ఆంక్షలు పెడుతుం డంతో మాకు గుర్తింపుకార్డు కావాలా అని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

న్యూడెమోక్రసీ అంతానికి కుట్ర: గుమ్మడి

ఇల్లెందురూరల్ : ఏజెన్సీ గ్రామాల్లో ఎన్డీ అంతానికి కుట్ర చేస్తున్నారని న్యూడెమోక్రసీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, రాష్ట్ర నాయకులు చిన్నచంద్రన్న, ఇల్లెందు జడ్పీటీసీ చంద్ర అరుణ ఆరోపించారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏజెన్సీలో దోపిడి, అరాచకాలకు, దౌర్జన్యాలను చేసుకోనివ్వకుండా అడ్డుగా ఉన్న న్యూడెమోక్రసీని, పార్టీ నాయకులను, దళకమాండర్‌లను అంతం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. అర్ధరాత్రి, అపరాత్రి అని తేడా లేకుండా ఏజెన్సీ గ్రామాల్లో పోలీసుల అరాచకాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయని ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో ఎన్డీ నాయకులు నాయిని రాజు, తుపాకుల నాగేశ్వర్‌రావు, ఆర్ఎస్‌సీ.బోసు, మల్లేల వెంకటేశ్వర్లు, శివన్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గుమ్మడి నర్సయ్య

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యా విషయాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. ప్రేమ బెడిసి కొట్టే అవకాశం ఉంది. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. పొదుపు పథకాలు, పెట్టుబడుల విషయంలో ఆచితూచి ముందడుగు వేయండి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. బదిలీ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. కార్యాలయంలో కొంత అసౌకర్యానికి గురవుతారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యార్థులు లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాల్సి ఉంటుంది. వాహనాల కారణంగా అసౌకర్యానికి గురవుతాయి. రిప్రజెంటేటివ్‌లు, ఏజెంట్లకు శ్రమాధిక్యం. సమావేశాల్లో మాటపడాల్సి వస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులకు అటంకాలు కలిగే అవకాశం ఉంది. డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు. రుణప్రయత్నాలు ఫలించక పోవచ్చు. ఖర్చులు అదుపులో పెట్టుకోవాలి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): మనసును ఏదో వెలితి బాధిస్తుంది. చేపట్టిన పనులకు ఆటంకాలు ఎదురవుతాయి. కొత్తగా చేపట్టే పనుల ప్రారంభాన్ని వాయిదా వేయండి. అన్ని విషయాల్లో శ్రమాధిక్యం తప్పకపోవచ్చు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో అవాంతరాలు ఎదురవుతాయి. దీర్ఘకాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రహస్య సమాచారం అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మ్యూచువల్ ఫండ్స్, బ్యాంక్ డిపాజిట్లు, పొదుపు పథకాల వ్యవహారాలకు అనుకూల సమయం కాదు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాల్లో అనుకోని చికాకులు ఎదురవుతాయి. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలిగే అవకాశం ఉంది. సంకల్ప సాధనకు పట్టుదలతో కృషి చేస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రణాళిక లోపించడం వల్ల లక్ష్యాలు సాధించలేక పోతారు. న్యాయపరమైన వివాదాలకు ఆస్కారం ఉంది. సమావేశాలు, చర్చలు, వ్యూహరచనలకు అనుకూలం. విద్యార్థులకు శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆస్పత్రులు, బ్యాంకులు, చిట్‌ఫండ్‌లు, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ఆర్థికంగా నిరుత్సాహకరం. గ్రాట్యుటీ, బీమా, పింఛన్ వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. బాధాకరమైన సమాచారం అందుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఆర్థిక విషయాల్లో భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వేడుకల్లో ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నష్టాలు తప్పకపోవచ్చు. సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వ్యవసాయం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. విందుల్లో పరిమితి పాటించాలి. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు. ఆస్పత్రులు సందర్శించాల్సి రావచ్చు.

-బిజుమళ్ల బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

● జమలాపురం వెంకన్న



కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	07

సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855
ఈవో రమణమూర్తి: 94910 00705
ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300

- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

● భద్రాచలం రామయ్య

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	21
వందగదుల సదనం	62	23
శ్రీరామ సదనం	18	11
టీటీడీ సదనం	26	05
సౌమిత్రి సదనం	30	09

సంప్రదించండి..
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20

నిత్య సేవలు ఇలా..

- తెల్లవారుజామున 4.30కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేద బోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.

ఉష్ణోగ్రత వివరాలు సెల్సియస్ డిగ్రీల్లో..

	కనిష్ఠం	గరిష్ఠం
ఖమ్మం	23	29
కొత్తగూడెం	24	28

ప్రజా ఉద్యమాలపై అణచివేత తగదు

● ఖమ్మం జిల్లా కన్వీనర్ లక్ష్మాచారి ● రెండు జిల్లాలకు కమిటీల ఎన్నిక

ఏన్కూరు: ప్రజాస్వామ్య ముసుగు కింద ప్రజలపైనా, ప్రజా ఉద్యమాలపైనా పాలకుల అణచివేత తగదని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ(వోపీడీఆర్)ఖమ్మం జిల్లా కన్వీనర్ బాణాల లక్ష్మాచారి అన్నారు. ఆదివారం ఏన్కూరులో ఉమ్మడిజిల్లాల శాఖ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారంలో పాలకులు విఫలమయ్యారని, పంటలకు గిట్టుబాటు ధర లేదని, మహిళలపై దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయన్నారు. అనంతరం రెండుజిల్లాల వోపీడీఆర్ కమిటీలను ఎన్నుకున్నారు. ఖమ్మంజిల్లా కన్వీనర్‌గా బాణాల లక్ష్మాచారితోపాటు 13మందిని సభ్యులుగా నియమించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్‌గా జక్కం శ్రీనుతోపాటు 13మందితో కమిటీని ఎన్నుకున్నారు. సమావేశంలో గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పడిగె ఎర్రయ్య, పోలెబోయిన ముత్తయ్య, రామచంద్రయ్య, గోపాల్, మల్లయ్య, వెంకటనర్సయ్య, కోటేశ్వరరావు, సైదులు, యర్రా బాబు, లెనిన్ పాల్గొన్నారు.

రామయ్యకు ఘనంగా పట్టాభిషేకం

భద్రాచలం: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామికి ఆదివారం పుష్యమి నక్షత్రం సందర్భంగా ఘనంగా పట్టాభిషేకం నిర్వహించారు. ముందుగా స్వామి వారికి నిత్య కల్యాణ మండపంలో నిత్య కల్యాణం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారిని నిత్య కల్యాణ మండప వేదిక వద్దకు తీసుకురాగా సహస్రనామార్చన తొలుత నిర్వహించారు. అనంతరం నిత్య కల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణదారణ, యజ్ఞోపవీతధారణ, యోక్త్రబంధనం, కన్యాదానం, జీలకర్రబెల్లం, మాంగల్యదారణ, బ్రహ్మముడి, తలంబ్రాలు, ఆశీర్వచనం నిర్వహించారు. అనంతరం స్వామి వారికి పట్టాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు.

అన్నదానానికి రూ.లక్ష విరాళం

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళాన్ని ఖమ్మానికి చెందిన శ్రీరంగం వాకుల బాష్యం అందజేశారు. రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



పట్టాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం



పట్టాభిషిక్తుడైన రామయ్య



అన్నదానానికి విరాళం అందజేస్తున్న దృశ్యం

పామాయిల్ రవాణా చార్జీలను పెంచాలని తుమ్మలకు వినతి

ఎమ్మెల్యే తాటి ఆధ్వర్యంలో మంత్రిని కలిసిన పామాయిల్ రైతు సంఘం

దమ్మపేట: పామాయిల్ గెలలను కర్మాగారానికి రవాణ చార్జీలను పెంచాలని కోరుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు అశ్వారావుపేట ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో పామాయిల్ రైతు సంఘం వినతిపత్రం అందజేసింది. వివరాలను ఆలపాటి ప్రసాద్ విలేకరుకు తెలిపారు. పామాయిల్ గెలలు కర్మాగారానికి చేర్చినందుకు టన్నుకు రూ.350/-కు చెల్లించాలని కోరామన్నారు. పామాయిల్ మార్కెట్ ఇంటర్ వెన్షన్ స్కీం(ఎంఐఎస్) టన్నుకు రూ.10,500/- ప్రకటించాలని వినతి పత్రంలో వివరించామన్నారు. తమ వినతికి తుమ్మల సానుకూలంగా స్పందించారన్నారు. వినతి పత్రం ఇచ్చినవారిలో సంఘం ప్రధాన కార్యదర్శి శీమకుర్తి వెంకటేశ్వరరావు వున్నారు.

తుమ్మలతో ఆయిల్‌ఫెడ్ అధికారుల సమావేశం

రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును టీఎస్ ఆయిల్‌ఫెడ్ అధికారులు హైదరాబాద్‌లోని మంత్రి స్వగృహంలో ఆదివారం సమావేశమయ్యారు. మంత్రిని ఈ సందర్భంగా ఆయిల్‌ఫెడ్ మేనేజర్ రాజశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. కర్మాగారానికి ప్రస్తుతం వస్తున్న గెలలు పరిణామం, ఆయిల్ రికవరీ, కర్మాగారం పనితీరును మంత్రి అడిగి తెలుసుకున్నారని తెలిపారు. రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారన్నారు. ఆయిల్ రికవరీ పెంచుకునేందుకు కృషి చేయాలని తుమ్మల సూచించినట్లు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.



మంత్రి తుమ్మలకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

ముగిసిన శ్రావణ మాస బోనాలు

ములకలపల్లి: శ్రావణ మాస బోనాలు ముగిశాయి. చివరి ఆదివారం కావడంతో ములకలపల్లిలో బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. స్థానిక ముత్యాలమ్మ బొడ్రాయి వద్ద భక్తులు పసుపు, కుంకుమ, పూలతోపాటు గాజులు సమర్పించారు. ముత్యాలమ్మకు ప్రత్యేక అలంకరణ జరిపి భక్తులు పూజలు నిర్వహించారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి



కేక్ కట్ చేస్తున్న బండి రాఘవులు



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీరాములు

అశ్వారావుపేట టౌన్: దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి వీర్రాఘవులు మాట్లాడుతూ.. నవభారత నిర్మాణనికి రాజీవ్ గాంధీ బాటలు వేశారని, ఆ బాటలోనే భారతదేశం అనేక రంగాలో ముందుకు దూసుకుపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మా రాంబాబు, దావుద్, శాఖా చక్రధరరావు, కొప్పుల శ్రీను, కర్నాటి శ్రీను, జుజ్జూరి దుర్గారావు, నాగమహేశ్వరరావు, మిండా దుర్గారావు, దాసరి నాగేంద్ర, సలీమ్, కొర్స నాగేశ్వరరావు, నూనే సత్యనారాయణ పాల్గొన్నారు.

దమ్మపేట మండలంలో...

కాంగ్రెస్ పార్టీ దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి సాంకేతిక ఫలాలు అందించిన ఘనత రాజీవ్ గాంధీదేనని పార్టీ మండల కన్వీనర్ కారం శ్రీరాములు అన్నారు. ఆయన ఆశయ సాధనకోసం అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వాసం శ్రీను, జల్లిపల్లి కిషోర్, కొర్సా వెంకటేష్, వాడే వెంకట్రావు, కాకా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటలో బైపాస్ నిర్మించాలి

● మంత్రి తుమ్మలకు చాంబర్‌ఆఫ్ కామర్స్ వినతి



తుమ్మలకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

అశ్వారావుపేట: జాతీయ రహదారి నిర్మాణంతో అశ్వారావుపేటలో వందలాది కుటుంబాలకు నీడ లేకుండా పోతోందని, బైపాస్ రోడ్డు వేయించడం ద్వారా తమను ఆదుకోవాలని చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్వంలో 100 మంది వ్యాపారులు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి విజ్ఞప్తి చేశారు. నేషనల్ హైవే పట్టణం గుండావెళ్తే దాదాపు 300 కుటుంబాల వారు నిరాశ్రయులవుతారని, తమ ఇబ్బందులను గుర్తించి, బైపాస్ నిర్మించడం తమను ద్వారా ఆదుకోవాలని మంత్రికి వినతి పత్రాన్ని అందజేశారు. దీనికి స్పందించిన మంత్రి తుమ్మల.. నేషనల్ హైవే అధారిటీతో, కేంద్రంతో మాట్లాడి బైపాస్ రోడ్డు మంజూరు చేయించేందుకు కృషిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అయితే.. అశ్వారావుపేట తెలంగాణకు ముఖద్వారం కాబట్టి చాలా అందంగా తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తున్నామని, అందరూ సహకరించాలని, రోడ్లపై ఆక్రమణలు లేకుండా చూడాలని మంత్రి సూచించారు. ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంత్రిని కలిశారు. చాంబర్స్ ఆఫ్ కామర్స్ సభ్యులు విలేకర్లతో మాట్లాడుతూ మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించారని, బైపాస్ తప్పక మంజూరి చేస్తారనే నమ్మకం ఉందన్నారు. మంత్రిని కలసినవారిలో శీమకుర్తి వెంకటేశ్వరరావు, సొలస పుష్కరం, శీమకుర్తి శివ, బాబు, సమయమంతుల మహేశ్వరరావు, కంచర్ల రామారావు, కృష్ణ, తులసి, వేముల శ్రీను, నాగేశ్వరరావు, విజయ్ ఉన్నారు.

'సీతారామ' నిర్వాసితులకు..

పరిహారం పెంచాలని ఆందోళన

ములకలపల్లి: సీతారామ ప్రాజెక్ట్ పంపుహౌస్-2 భూనిర్వాసితులందరికీ మెరుగైన ప్యాకేజీ చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం సేవాలాల్ మండల సమితి ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ... భూనిర్వాసితులకు ఎకరానికి రూ.12లక్షలు నష్టపరిహారం చెల్లించాలని, 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారంతోపాటు భూమికి భూమి, బాధితులకు ఉపాధి కల్పించాలని ప్రతి డిమాండ్ చేశారు. రైతుకు రూ.2వేలు పెన్షన్ 20 సంవత్సరాలపాటు అందించాలని డిమాండ్ చేశారు. రైతుల ఆందోళనకు టీజేఏసీ జిల్లా అధ్యక్షులు మల్లెల రామనాథం, నాయకులు నబీ సాహెబ్‌లు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో రైతులు భూక్యా ధర్మా, హరిశ్చంద్, చంద్రకళ, మదార్, భిక్షం, రవి, శివ, శంకర్, హేమని తదితరులు పాల్గొన్నారు.

కోడి పందేలకు..

వెళ్తున్న వారి అరెస్టు

దమ్మపేట: కోడిపందేల్లో పాల్గొనేందుకు ఛత్తీస్‌గఢ్ వెళ్తున్న వ్యక్తులను ఆదివారం పోలీసులు అరెస్టు చేశారు. ఎస్‌ఐ ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం... పోలీసులు ఆదివారం వాహనాలు తనిఖీ చేస్తుండగా.. రెండు కార్లల్లో తొమ్మిది మంది వ్యక్తులు మూడు పందెం కోడి పుంజులతో తారసపడ్డారన్నారని తెలిపారు. వీరిని విచారించగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కోడి పందేలకు వెళ్తున్నట్లు తెలిపారని అన్నారు. వీరి వద్ద నుంచి రూ.1.2లక్షల నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

పాకలగూడెంలో...

పాకలగూడెంలో కోడి పందేల స్థావరంపై దాడి చేసి రెండు పుంజులు, రూ.10,300 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

'పునరావాసం' సద్వినియోగం చేసుకోండి'



మేకల యూనిట్ పరిశీలిస్తున్న ఎక్సైజ్‌శాఖ ఎస్ఐ స్వామి

చంద్రుగొండ: గుడుంబా తయారీ, విక్రయాలను మానేసిన లబ్దిదార్లకు ప్రభుత్వం మంజూరు చేసిన పునరావాసరుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎక్సైజ్ శాఖ ఈడీఎస్. స్వామి సూచించారు. ఆదివారం పలు గ్రామాలకు మంజూరైన మేకలు, గొర్రెల యూనిట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చంద్రుగొండ మండలానికి 14 యూనిట్లు మంజూరైనట్టు తెలిపారు. పంపిణీ చేసిన గొర్రెలు, మేకల ద్వారా జీవనోపాధి మెరుగుపర్చుకోవాలని ఆయన సూచించారు. మండలంలో సారా సంపూర్ణ నిషేధానికి మహిళలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట ఎస్సీ హాస్టల్ సంక్షేమాధికారి లక్ష్మారావు, ఎక్సైజ్ సిబ్బంది వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఆలయాల్లో భక్తుల కోలాహలం



పూజలు చేస్తున్న జేసీ దంపతులు

అశ్వారావుపేట రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో గల అమ్మవారి ఆలయాలు ఆదివారం భక్తుల సందడితో కోలాహలంగా మారాయి. మండలంలోని వినాయకపురం చిలకలగండి ముత్యాలమ్మ, గోగులపుడి గుబ్బలమంగమ్మ ఆలయం, నారాయణపురం కట్టమైసమ్మ ఆలయాలకు భక్తులు అధికంగా తరలివచ్చి పూజలు నిర్వహించారు. అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.

జాయింట్ కలెక్టర్ పూజలు..

అన్నపురెడ్డిపల్లి: శ్రావణమాసం చివరి ఆదివారాన్ని పురస్కరించుకొని జాయింట్ కలెక్టర్ ఎం.రామకిషన్ దంపతులు అన్నపురెడ్డిపల్లి శ్రీబాలాజి, శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయసిబ్బంది వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయాలలో పూజార్లు ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ మేనేజర్ రజనికుమారి జేసీ దంపతులను సాదరంగా ఆహ్వానం పలికి శాలువలతో సత్కరించారు.

ఊట్లపల్లిలో వీధిలైట్ల ఏర్పాటు

అశ్వారావుపేట: మండల పరిధిలోని ఊట్లపల్లి పంచాయతీలో సర్పంచ్ తెల్లం వీరకుమారి పర్యవేక్షణలో పంచాయతీ పరిధిలో 200 వీధిలైట్లును వేశారు. రెండు రోజులుగా పంచాయతీ పరిధిలోని ఊట్లపల్లి, కేశప్పగూడెం, నల్లబాడు, రాజానగరం, గంగారం తదితర గ్రామాలలో వీధిలైట్లును అమర్చారు. ఊట్లపల్లిలో నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలోను, డ్రైన్‌లను జేసీబీ, ఇతర విధానాల ద్వారా మట్టిని తొలగించి పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహిచారు. ప్రజలు ఇంటి ఆవరణలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల నివారణకు అందరూ సహకరించాలని సర్పంచ్ కోరారు.

సాక్షర భారత్ అభ్యాసకులకు పరీక్షలు



పరీక్షలు రాస్తున్న అభ్యాసకులు

ములకలపల్లి:

మండలవ్యాప్తంగా నాలుగు గ్రామ పంచాయతీల పరిధిలో ఆదివారం సాక్షర భారత్ అభ్యాసకులకు పరీక్షలు నిర్వహించినట్లు మండల కో-ఆర్డినేటర్ కీసరి వీరభద్రం తెలిపారు. మొత్తం 96మందికి పరీక్షలు నిర్వహించామని ఆయన వెల్లడించారు. ముత్యాలంపాడు, రామచంద్రాపురం, విజయ్‌పురి కాలనీ, ఒడ్డుగూడెం గ్రామాల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, సర్పంచ్ కీసరి లక్ష్మీ తదితరులు పరీక్షలను పర్యవేక్షించినట్లు తెలిపారు.

చంద్రుగొండ మండలంలో...

చంద్రుగొండ: మండలంలోని పలు పంచాయతీల్లో సాక్షర భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఐవోఎస్ పరీక్షలు విజయవంతంగా ముగిశాయి. ప్రతీ పంచాయతీ నుంచి 16 మంది అభ్యాసకులకు పరీక్షలు నిర్వహించారు. రెండవ అభ్యాసకులు ఈ పరీక్షలు రాశారు. పరీక్షలను సాక్షర భారత్ కో-ఆర్డినేటర్ జి. రవిచందర్ పర్యవేక్షించారు.

అచ్యుతాపురంలో...

అశ్వారావుపేట రూరల్: మండలంలోని అచ్యుతాపురం గ్రామంలో ఆదివారం ఎన్ఐవోఎస్ పరీక్ష నిర్వహించారు. సాక్షరభారత్ 15వ దశకు సంబంధించిన అభ్యాసకులకు పరీక్షలు ఏర్పాటు చేశారు. ఈ పరీక్షకు పదహారు మంది అభ్యాసకులు హాజరయ్యారు. పరీక్షల నిర్వహణలో సాక్షరభారత్ గ్రామసమన్వయకర్త లలిత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి మండలంలో..

అన్నపురెడ్డిపల్లి: మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో సాక్షర భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఐవోఎస్ పరీక్షలు విజయవంతంగా ముగిశాయి. రాజాపురం గ్రామ సర్పంచ్ మారుతి జానకితోపాటు 16మంది అభ్యాసకులు పరీక్షలు రాశారు. పరిక్షల నిర్వహణను సాక్షర భారత్ కో-ఆర్డినేటర్ జి.రవిచందర్ పర్యవేక్షించారు.

పురపాలకాల్లో ఎల్ఈడీ కాంతులు

- విద్యుత్ దుబారా నియంత్రణ దిశగా అడుగులు
- నిర్వహణ బాధ్యత ఈఈఎస్ఎల్‌కు
- ప్రతినెలా యాభైశాతం విద్యుత్ బిల్లు తగ్గే అవకాశం

పాల్వంచ టౌన్: విద్యుత్ దుబారాను నియంత్రణ దిశగా పురపాలకాలు అడుగులు వేస్తున్నాయి. ప్రతినెలా రూ. లక్షల్లో బిల్లులు వస్తుండటంతో ఎల్ఈడీ(లైట్ ఎమిట్టింగ్ డయోడ్) దీపాలను ఏర్పాటు చేసేందుకు యోచిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా పలు నగరపాలకాలు, పురపాలకాల్లో ఎల్ఈడీ దీపాలను ఏర్పాటు చేశారు. ఇది సత్ఫలితాలు ఇచ్చింది. దీనివల్ల ప్రతినెలా రూ. రెండు నుంచి రూ. మూడు లక్షల వరకు బిల్లులు తగ్గాయని అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. అక్కడ ప్రయోగించిన ఎల్ఈడీ మంత్రాన్ని ఇక్కడ అమలు చేయాలని అధికారులు భావిస్తున్నారు.

30 పురపాలకాల్లో..

తెలంగాణ ఏర్పాటయ్యాక రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్‌పై ముఖ్యంగా దృష్టి సారించింది. కోతలు లేకుండా విద్యుత్‌ను సరఫరా చేస్తోంది. అందులో భాగంగానే ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలు చేస్తోంది. ఇందుకు రూ. వందల కోట్లు ఖర్చు చేస్తోంది. గృహావసరాలు మినహాయిస్తే.. పట్టణాల్లో విద్యుత్ వినియోగం అంతకంతకూ పెరుగుతోంది. దీంతో ప్రభుత్వంపై భారం పెరుగుతోంది. ఈనేపథ్యంలో ప్రభుత్వం ఎల్ఈడీ దీపాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 30 పురపాలకాల్లో ఎల్ఈడీ దీపాలను ఏర్పాటు చేసింది. ఇప్పటికే ఎనర్జీ ఎఫిసియెన్స్ లిమిటెడ్ సంస్థ సర్వే కూడా పూర్తి చేసింది. ఇప్పటికే పాల్వంచ, కొత్తగూడెంలో సర్వే పూర్తయింది. పాల్వంచలో ముందుగానే సర్వే పూర్తికావడంతో అక్కడికి ఎల్ఈడీ దీపాలు వచ్చాయి. కొత్తగూడెంలో త్వరలో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. మిగతా పురపాలకాలకు దశల వారీగా దీపాలు మంజూరవుతాయని అధికారులు చెబుతున్నారు.

ఏడేళ్ల వరకు అవసరమే లేదు..

గతంలో విద్యుత్ దీపాల నిర్వహణను కాంట్రాక్టర్లకు ఇచ్చేవారు. విద్యుత్ సరఫరాలో అవాంతరాలు ఏర్పడిన పుడు దీపాలు మరమ్మతులకు గురయ్యేవి. దీనివల్ల పురపాలకాల మీద రూ.లక్షల్లో భారం పడేది. విద్యుత్ బకాయిల ఉండనే ఉన్నాయి. ఈనేపథ్యంలో ప్రభుత్వం ఎల్ఈడీ మంత్రాన్ని తెరపైకి తెచ్చింది. ఈఈఎ స్ఎల్(ఎనర్జీ ఎఫిసియెన్స్ లిమిటెడ్) సంస్థ అధునాతన పద్ధతుల్లో ఎల్ఈడీ దీపాలను ఏర్పాటు చేస్తోందని పురపాలక అధికారులు అంటున్నారు. ఏడేళ్ల పాటు ఎటువంటి నిర్వహణా ఖర్చులు ఉండవని ఈఈఎస్ఎల్ నిర్వాహకులు పేర్కొంటున్నారు.

బిల్లులు తగ్గే అవకాశం

ఎల్ఈడీ దీపాల ఏర్పాటుతో విద్యుత్ బిల్లులు తగ్గే అవకాశం కన్పిస్తోంది. ఎంతలేదన్నా 50 శాతం వరకు విద్యుత్ ఆదా అవుతుందని అధికారులు అంటున్నారు. ప్రతినెలా విద్యుత్ బిల్లులను ఆయా పురపాలకాలు సాధారణ నిధులను వెచ్చించేవి. కానీ ఎల్ఈడీ దీపాల ఏర్పాటుతో బిల్లుల తగ్గడం వల్ల సాధారణ నిధులు కొంత మొత్తం మిగిలే అవకాశం కన్పిస్తోంది. వీటిని వివిధ అభివృద్ధి పనులకు ఖర్చు చేసే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు.



ఎల్ఈడీ బల్బులు అమరుస్తున్న దృశ్యం

పాల్వంచకు 300 దీపాలు

పాల్వంచ మునిసిపాలిటీకి మూడు వేలకు పైగా ఎల్ఈడీ దీపాలు అందాయి. గత గురువారం మునిసిపాలిటీ పరిధిలోని శేఖరం బంజర నుంచి అధికారులు ఎల్ఈడీ దీపాలను అమర్చడం ప్రారంభించారు. ఇన్‌చార్జ్ కమిషనర్ బత్తిని భాస్కర్ గౌడ్, మునిసిపల్ ఏఈ కందుల రాజేష్ పనులను పర్యవేక్షిస్తున్నారు. కాంతి కూడా ఎక్కువగా వెదజల్లుతుండటంతో ప్రజలు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఇవి ఉపయోగాలు..

ఎల్ఈడీ దీపాల జీవితకాలం ఎక్కువ. తక్కువ విద్యుత్‌ను వినియోగించుకుని ఎక్కువ కాంతి వెదజల్లుతుంది. పర్యావరణ హితం. బల్బు మరమ్మతులకు గురైనా నూరుశాతం పునరుద్ధరించేందుకు అవకాశం ఉంటుంది. కంటిపై ఎక్కువగా ప్రభావం చూపదు. ఉష్ణోగ్రతల్లో హెచ్చు తగ్గులు ఏర్పడినా.. ఎటువంటి వాతావరణంలో అయినా వెలువరించే కాంతిలో తేడా ఉండదు. తక్కువ విద్యుత్ సరఫరాలో కూడా వెలుగుతుంది.

ఇదీ మునిసిపాలిటీల్లో పరిస్థితి..

- ఇల్లెందు మునిసిపాలిటీలో 24 వార్డులున్నాయి. ఇందులో 1750 ట్యూబ్‌లైట్లు, 126 సెంట్రల్ దీపాలు, ఆరు ఫోర్‌వే లైటింగ్ దీపాలున్నాయి. 22వార్డుల్లో దీపాల నిర్వహణను మునిసిపాలిటీ చూసుకుంటోంది. మిగతా రెండు వార్డులను సింగరేణి పర్యవేక్షిస్తోంది. ఇందుకు నెలకు రూ.మూడు లక్షల వరకు విద్యుత్ బిల్లు వస్తోంది.
- మణుగూరులు మునిసిపాలిటీలో 18వార్డులున్నాయి. మొత్తం 1400 దీపాలున్నాయి. ఇందులో హైమాస్ట్ దీపాలు పది ఉన్నాయి. 150 ఫ్లోరోసెంట్ బల్బులున్నాయి. నెలకు రూ. లక్ష వరకు విద్యుత్ బిల్లు వస్తోంది.
- కొత్తగూడెం మునిసిపాలిటీలో 33వార్డులున్నాయి. 6,500 వరకు ట్యూబ్‌లైట్లు, 180 సెంట్రల్ దీపాలు, పన్నెండు ఫోర్‌వే లైటింగ్ దీపాలున్నాయి. విద్యుత్ బిల్లు రూ.6.50 లక్షల వరకు బిల్లు వస్తోంది.
- పాల్వంచ మునిసిపాలిటీలో 24వార్డులున్నాయి. 4,695 దీపాలున్నాయి. 25వరకు సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేశారు. మునిసిపాలిటీకి సుమారు నెలకు రూ. 5. 5 లక్షల వరకు విద్యుత్ బిల్లు వస్తోంది.

ఎల్ఈడీ బల్బులతో రెండు రకాల ఆదా..
- బి. భాస్కర్‌గౌడ్, ఇన్‌చార్జ్ మునిసిపల్ కమిషనర్



ఎల్ఈడీ బల్బుల వాడకంతో విద్యుత్ ఆదా అవుతోంది. కరెంట్ బిల్లు 40శాతం నుంచి 50శాతం వరకు ఆదా అయ్యే అవకాశాలున్నాయి. వీధి దీపాల బిల్లులు గతంలో సరాసరి నెలకు రూ. 5. 5లక్షల వరకు వచ్చేది. ఎల్ఈడీ దీపాల వల్ల సుమారు రూ. 2లక్షల నుంచి రూ. 2. 5లక్షల వరకు ఆదా అయ్యే అవకాశం ఉంది.

భావితరాలకోసం హరితహారం

- ఖమ్మం జిల్లా కూసుమంచిలో మువ్వా
- వెయ్యి మొక్కలు నాటిన డీసీసీబీ సిబ్బంది

కూసుమంచి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన హరితహారం ఒక బృహత్తర కార్యక్రమమని, ఇది భావితరాల కోసమేనని జిల్లా సెంట్రల్ బ్యాంకు ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు అన్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచి-నేలకొండపల్లి రహదారిని రు.26 కోట్లతో విస్తరిస్తున్న సంగతి తెలిసిందే. రహదారి విస్తరణలో భాగంగా చెట్లన్నీ నరికివేయడంతో.. నరికిన చెట్ల స్థానంలో డీసీసీబీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ నుంచి గంగబండతండా వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర వెయ్యి మొక్కలను నాటి, వాటికి ట్రెంచ్‌లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని డీసీసీబీకి చెందిన అన్ని బ్రాంచీల నుంచి సుమారు 400మందికిపైగా ఉద్యోగులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం విజయ్‌బాబు విలేకరులతో మాట్లాడుతూ.. జీవకోటికి ప్రాణాధారమైన మొక్కలను ప్రతిఒక్కరూ నాటాలని పిలుపునిచ్చారు. గతేడాది ఖమ్మం నగరంలో పెద్దఎత్తున మొక్కలు నాటి సంరక్షించినట్లు తెలిపారు. ఈఏడాది ఇప్పటికే అన్ని సంఘాల్లో, బ్యాంకుల ఆవరణలో రెండువేల మొక్కలు నాటినట్లు తెలిపారు. కూసుమంచిలో రహదారివిస్తరణలో ఏళ్ల వయస్సు కలిగిన చెట్లను నరికివేసినందున వాటిస్థానంలో కొత్తమొక్కలు నాటాలన్న మంత్రి తుమ్మల ఆదేశాల మేరకు మొక్కలు నాటినట్లు పేర్కొన్నారు. నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత డీసీసీబీ చేపట్టినట్లు తెలిపారు. ఇందుకోసం రూ.5లక్షలు సీడీఎఫ్ నిధులు కేటాయించామన్నారు. మొక్కలు నాటడం ద్వారా భావితరాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. చెట్లు అందించే సేవలకు వెలకట్టలేమన్నారు. సమాజ హితం కోసం తాము మొక్కలు నాటే బాధ్యత కూడ తీసుకుంటున్నామన్నారు. ఇదే తరహాలో యువకులు, విద్యార్థులు భాగస్వాములవుతూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిరంతర ప్రక్రియలా కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ సీఈవో నాగచెన్నారావు, జీఎం వసంతరావు, డీజీఎం గోపాలకృష్ణ, టీఆర్ఎస్ జిల్లా నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, ఆత్మఛైర్మన్ మద్ది మల్లారెడ్డి, సీడీసీ ఛైర్మన్ జూకూరిగోపాలరావు, ఎంపీపీ రామసహాయం వెంకటరెడ్డి, జడ్పీటీసీ రామచంద్రు, వీరవెల్లి నాగేశ్వరరావు, జొన్నలగడ్డ రవికుమార్, సుధాకర్‌రెడ్డి, ఆసీఫ్‌పాషా, కూరపాటి వేణు, మాదాసు ఉపేందర్, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.



మొక్కకు ట్రీగార్డ్ ఏర్పాటు చేస్తున్న విజయ్‌బాబు

జిల్లావ్యాప్తంగా చిరుజల్లులు

- తాలిపేరు ఎనిమిది గేట్ల ఎత్తివేత
- భద్రాచలం వద్ద 21 అడుగులకు చేరిన గోదావరి నీటిమట్టం

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం/భద్రాచలం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆదివారం చిరుజల్లులు కురిశాయి. ఉదయం నుంచి ఎండగా ఉన్నప్పటికీ సాయంత్రం సమయంలో మాత్రం కురిసిన చిరుజల్లుల వల్ల వాతావరణం చల్లబడింది. ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో కురిసిన వర్షం వల్ల చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు ఆదివారం ఉదయం ఎనిమిది గేట్లు పూర్తిగా ఎత్తివేశారు. 24 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఆ తర్వాత ఇన్‌ఫ్లో తగ్గడం వల్ల నాలుగు గేట్లు ఎత్తి 12,840 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం తాలిపేరు ప్రాజెక్టు నీటి మట్టం 71.44మీటర్లుగా ఉంది. పాల్వంచలోని కిన్నెరసాని రిజర్వాయర్‌లోని 406.2 అడుగులకు నీరు చేరడంతో ఒక గేట్‌ను ఎత్తి మూడు వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. భద్రాచలంలోని గోదావరి నది నీటి మట్టం 18 అడుగులు ఉండగా ఆదివారం పైన కురిసిన వర్షాల వల్ల 21 అడుగులకు చేరింది.



తాలిపేరు నుంచి దిగువకు విడుదలవుతున్న నీరు

ఉత్సాహంగా గిరిజనుల వన సమారాధన

సుజాతనగర్: సీతంపేట బంజరలో శ్రావణమాసంలో గిరిజనులు జరుపుకునే వన సమారాధన ఉత్సవాన్ని ఆదివారం ఘనంగా ఘనంగా నిర్వహించారు. మేరామ భవాని, సీత్లాభవాని, మంత్రాళభవాని, హింగళ్‌భవాని తదితర దేవతలకు వనంలో పూజలు నిర్వహించి, దీవెనలు అందుకున్నారు. కుటుంబాలుక్షేమంగా ఉండాలని, సిరి సంపదలతో వర్ధిల్లాలని వేడుకున్నారు. సహపంక్తి భోజనాలు చేశారు. ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాటసమితి రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ రాజేష్ నాయక్, మాజీ సర్పంచ్ నెహ్రూ (శంకర్), జానకి రామయ్య, ప్రసాద్, లక్ష్మా, రవి, కార్తీక్, హరిదాస్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి

● డివిజన్ వ్యాప్తంగా రాజీవ్‌గాంధీ జయంతి
● నివాళులు అర్పించిన నాయకులు ● పాల్వంచలో క్షీరాభిషేకం



కొత్తగూడెం: ఎడవల్లి యువసేన ఆధ్వర్యంలో..



పాల్వంచ: నివాళులు అర్పిస్తున్న వనమా

కొత్తగూడెం సాంస్కృతికం: రాజీవ్‌గాంధీ చేసిన సేవలు శ్లాఘనీయమని యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు వనమా రాఘవేందర్‌రావు అన్నారు. రాజీవ్‌గాంధీ 73వ జయంతిని ఆదివారం కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాజీవ్‌గాంధీ



జూలూరుపాడులో నివాళులు అర్పిస్తున్న నాయకులు

విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా రాఘవ మాట్లాడారు. దేశాన్ని అస్థిరంగాల్లో ముందుకు నడిపించిన ప్రధానిగా రాజీవ్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఆయన చూపిన బాటలో యువత నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.ఎ. రజాక్, కరాటే రామస్వామి, బత్తుల వీరయ్య, ఎస్‌కె. అన్వర్‌పాష, ఎండి.గౌస్, సకినాల వెంకన్న, బాలు, సీతారామయ్య, పూర్ణ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎడవల్లి యువసేన ఆధ్వర్యంలో..
ఎడవల్లి యువసేన ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా ప్రధాన ఆసుపత్రి సెంటరులో రాజీవ్ గాంధీ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. నివాళులు అర్పించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూరిబాబు, రాజు, ఓం ప్రకాష్, ఏలూరి రాజేష్, నవతన్, శ్రీ ఇంక్లైన్ సురేష్, పోకల నగేష్, సంతు తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచలో..
ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో దేశఖ్యాతిని అంతర్జాతీయంగా ఇనుమడింపచేసిన మహోన్నత వ్యక్తి రాజీవ్‌గాంధీ అని మాజీమంత్రి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. రాజీవ్‌గాంధీ జయంతిజూట యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ కూరగాయల మార్కెట్‌లోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి వనమా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు కాల్వ ప్రకాశరావు, మిరియాల కమలాకర్, కోటేశ్వరరావు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.
● దివంగత రాజీవ్‌గాంధీ జయంతిని పాల్వంచ పట్టణంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ అనుచరులు ఘనంగా నిర్వహించారు. రాజీవ్‌గాంధీ మార్కెట్‌లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపతి, కృష్ణవేణి, అన్నపూర్ణ, సాయమ్మ, మంగతాయారు, వెంకమ్మ, హరి, కాంగ్రెస్ నాయకులు తరక లక్ష్మయ్య, ఊట్కూరి వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడు: మాజీ ప్రధాని, దివంగత రాజీవ్ గాంధీ సేవలు మరువ లేనివని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చౌడెం నరసింహారావు అన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం జూలూరుపాడులో జరిగిన రాజీవ్ జయంతి వేడుకల్లో విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీ ఎదుగుదలకు కృషి చేసిన రాజీవ్‌ను స్ఫూర్తిగా తీసుకొని నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలన్నారు. అనంతరం మిఠాయిలను పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు రోకటి సురేష్, సర్పంచ్ లాకావత్ గిరిబాబు, మైనార్టీ సెల్ మండలఅధ్యక్షుడు షేక్ మహబూబ్‌పాషా, నాయకులు పొన్నెకంటి వీరభద్రం, ఎన్.పుల్లారావు, లచ్చు, బాబు, వీరయ్య, సెల్వరాజ్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఒక్క ఫొటో...అనేక భావాలు

● మునిసిపల్ చైర్‌పర్సన్ గీత

కొత్తగూడెం టౌన్: మదిలోని భావాలు వ్యక్తపర్చేదే ఫొటో అని, ఒక్క ఫొటోలో అనేక భావాలను గమనించవచ్చని మునిసిపల్ చైర్‌పర్సన్ పులి గీత, టీఎస్పీసురేందర్‌రావు అన్నారు. ఫోటోగ్రఫీ డే సందర్భంగా కొత్తగూడెం పట్టణ ఫోటోగ్రాఫర్, వీడియోగ్రాఫర్ల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక పద్మశాలి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. ఫొటోగ్రఫీ రంగంలోజిల్లా ఎంతగానో రాణిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు జీవీకే. మనోహర్, కౌన్సిలర్ లక్ష్మీబాయి, ఫొటోగ్రాఫర్లు ఎస్‌కే.షరీఫ్, పైలవరపు రామకృష్ణ, వెంకటపతిరాజు, చావా పాపారావు,గడ్డం ప్రభాకర్‌రావు, మంచికట్ల రవి కుమార్ పాల్గొన్నారు.



ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న గీత

'ఎన్డీ నేతల ఇళ్లపై దాడులు అమానుషం'

కొత్తగూడెం టౌన్: సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకుల ఇళ్లపై పోలీసులు అర్ధరాత్రి సోదాలు,దాడులు చేయడం అమానుషమని, వాటిని ఖండిస్తున్నామని ఆ పార్టీ మండల నాయకులు కందగట్ల సురేందర్ అన్నారు. కొత్తగూడెంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇల్లెందు మండలంలో పార్టీ నాయకులు ఎల్లాపురం రమేష్, ఆళ్లపల్లి మండలంలోని రావిగూడెం బట్టు ప్రసాద్ కుటుంబాలకు చెందిన ఇళ్లపై పోలీసులు సోదాలు చేస్తూ గ్రామస్తులను భయ భ్రాంతులకు గురిచేయడం అప్రజాస్వామికమన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పోరాటాలు చేసి ప్రధాన భూమిక పోషించిన న్యూడెమోక్రసీ పార్టీని ప్రభుత్వం టార్గెట్ చేయడం హేయమైన చర్య అన్నారు. దాడులు ఆపకపోతే ప్రజా పోరాటాలతోనే నాయకత్వాన్ని కాపాడుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎన్డీ నాయకులు కోరం జగ్గయ్య, ఇప్టూ జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు, పీవోడబ్ల్యు డివిజన్ నాయకురాలు కంచర్ల జ్యోతి, రైతు కూలీ సంఘం డివిజన్ నాయకులు భాస్కర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

'26న టీమాస్ పోరం సదస్సును జయప్రదం చేయండి'

జూలూరుపాడు: సామాజిక న్యాయం, తెలంగాణ సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా కొత్తగూడెం క్లబ్‌లో 26న జరిగే టీ మాస్‌పోరం జిల్లా సదస్సును జయప్రదం చేయాలని పోరం జిల్లా నాయకుడు మచ్చా వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారం జూలూరుపాడులో బాణోత్ ధర్మా అధ్యక్షతన జరిగిన రౌండ్‌టేబుల్‌లో ఆయన మాట్లాడారు. తెలంగాణ సాధన కోసం పోరాడిన సంఘాల, సంస్థల, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. మూడున్నరేళ్ల పాలన దాటినా సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేదన్నారు. బడుగుల అభివృద్ధి చెందకుండా బంగారు తెలంగాణ సాధ్యం కాదన్నారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సమితి నాయకులు కాకా మహేష్, సర్పంచ్ లాకావత్ గిరిబాబు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వైకొండలరావు తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డుకు ఎస్పీ పరామర్శ

కొత్తగూడెం క్రైం: ఇటీవల జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో గాయపడి, చికిత్స పొంది బాబూక్యాంప్‌లో ఇంటి వద్ద కోలుకుంటున్న హోంగార్డు శివను ఎస్పీ అంబర్ కిషోర్ ఝూ ఆదివారం పరామర్శించారు. ప్రమాద సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.



హోంగార్డు శివను పరామర్శిస్తున్న ఎస్పీ

వైద్యులు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి: ఎస్పీ

కొత్తగూడెం అర్బన్: వైద్యులు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని ఎస్పీ అంబర్ కిషోర్ ఝూ సూచించారు. వినికిడి సమస్య ఉన్న వారి కోసం సురక్ష ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత స్క్రీనింగ్ పరీక్షల సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్పొరేట్ ఆసుపత్రుల వైద్యులు ఇలాంటి శిబిరాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి వాటికి తమ సహకారం ఉంటుందన్నారు. కేవలం పరీక్షలే కాకుండా రోగుల స్థితిగతులను కూడా తెలుసుకోవాలని ఆయన సూచించారు. శిబిరం నిర్వహించిన డాక్టర్ రవి బాబు నాయక్‌ను అభినందించారు. డాక్టర్ రవి బాబు నాయక్ మాట్లాడుతూ వినికిడి సమస్య ఉన్న వారికి అక్టోబర్ రెండోతేదీన వినికిడి యంత్రాలను అందిస్తామన్నారు. వైద్య శిబిరానికి విశేష లభించింది. కొత్తగూడెం పరిసర ప్రాంతాల నుంచి 750 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ హియరింగ్ సొల్యూషన్ ప్రతినిధి ప్రభాకర్, కిరణ్, సందీప్, శ్యామ్, వినాయక్ హియరింగ్ సొల్యూషన్స్ నుంచి నేహ, జయ హియరింగ్ సొల్యూషన్స్ నుంచి వీరన్న, కస్తూరి హియరింగ్ సొల్యూషన్స్ నుంచి సుమన్, శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ అంబర్‌కిషోర్‌ఝూ

భార్యపై దాడి: కేసు నమోదు

సుజాతనగర్: భార్యపై భర్త దాడి చేసిన సంఘటనలో పోలీసులు కేసు నమోదు చేశారు. సుజాతనగర్‌కు చెందిన గజ్జిమేకల రాములు, కృష్ణవేణి దంపతులు నాలుగేళ్లుగా వేర్వేరుగా జీవిస్తున్నారు. కలిసి ఉన్న సమయంలో చంద్రుగొండ మండలం తిప్పనపల్లికి చెందిన జ్యోతి ఉపేందర్ అనే వ్యక్తికి రూ. 30వేలు ఇచ్చారు. ఆ డబ్బును తిరిగి తనకే ఇవ్వాలని ఉపేందర్‌ను రాములు భార్య అడిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న గజ్జిమేకల రాములు భార్య వద్దకు వెళ్లి డబ్బులెందుకడగానికి నీవెవరివని గొడవ పెట్టుకున్నాడు. ఈ క్రమంలో ఆమె కర్రతో దాడికి పాల్పడ్డాడు. తలపై బలంగా కొట్టాడు. తీవ్రగాయాలపాలైన ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. సుజాతనగర్ ఎస్ఐ సేనాపతి శ్రీకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కేటీపీఎస్ డ్రైవర్లనూ క్రమబద్ధీకరించాలి: వనమా

పాల్వంచ టౌన్: కేటీపీఎస్‌లో కాంట్రాక్టు డ్రైవర్లకు విలీన జాబితాలో ఉంచి క్రమద్ధీకరించాలని మాజీమంత్రి వనమా వెంకటేశ్వరరావు కోరారు. కేటీపీఎస్‌లో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న సయ్యద్ రఫీ తమను విలీనం చేయరనే బాధతో అనారోగ్యానికి గురై మృతి చెందాడు. రఫీ మృతదేహాన్ని వనమా సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా వనమాను కలిసిన డ్రైవర్ల సమస్యలపై అక్కడ నుంచే నేరుగా ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. స్పందించిన అధికారులు ఎండీతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, డ్రైవర్ల సంఘ నాయకులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా రహదారులు

- అధ్వానంగా డ్రైయిన్లు
- పెరిగిన దోమలు, పందుల సంచారం
- రాకపోకలకు అంతరాయం





ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాల వద్ద..

లక్ష్మీదేవిపల్లి (సాంస్కృతికం): రెండు రోజులు కురిసిన వర్షాలకు లక్ష్మీదేవిపల్లి మండలంలోని పలు ప్రాంతాల రహదారులు అస్తవ్యస్తంగా మారాయి. రేగళ్ల, లక్ష్మీదేవిపల్లి, చాతకొండ తదితర పంచాయతీల్లోని అంతర్గత రోడ్లు గుంతలమయమయ్యాయి. డ్రెయిన్లు పొంగి పొర్లడంతో రోడ్లపై మురుగునీరు చేరి కంపు కొడుతున్నాయి. ప్రధానంగా శ్రీనగర్ కాలనీ, ఇందిరానగర్, లోతువాగు, శ్రీనగర్ ప్రాంతాల్లో దుర్గంధం వెదజల్లుతోంది. దోమలు, పందులు స్వైర విహారం చేస్తున్నాయి. రేగళ్లలో రహదారులన్నీ బురదమయంగా మారాయి. దీంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, పనుకలు కూలీలుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత శాఖాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంతాల వాసులు కోరుతున్నారు.





కొత్తగూడెం శ్రీనగర్ కాలనీలో అంతర్గత రహదారులు

సినిమాలు

కొత్తగూడెం

- దుర్గా: ఫిదా
- పూర్ణ: జయ జానకీ నాయక
- పరమేశ్వరి: లై
- విశ్వరూప: ఆనందోబ్రహ్మ
- మహేశ్వరి: నేనే రాజు.. నేనే మంత్రి

పాల్వంచ

- వెంకటేశ్వర జయ జానకీ నాయక
- వేణుగోపాల్ నేనే రాజు.. నేనే మంత్రి
- శాంతి లై

ప్రధాన ఆసుపత్రి

సూపరింటెండెంట్
డాక్టర్ జనార్దన్ 8008553195
సోమవారం డ్యూటీ డాక్టర్
రామ్‌కుమార్

గ్యాస్ సమాచారం

కొత్తగూడెం ఇండియన్ గ్యాస్ గోడౌన్ నుంచి 19న గ్యాస్ బుక్ చేసుకున్న వారికి 26న సిలిండర్ అందజేస్తారు.
గ్యాస్ ఆన్‌లైన్ బుకింగ్
9848824365

రైతు బజార్ ధరలు

కిలోకి (రూ.ల్లో)			
టమోట	50	క్యాబేజీ	35
పచ్చిమిర్చి	30	ఉల్లిగడ్డలు (రైతుబజారు)	35
వంకాయ	40	గోరుచిక్కుళ్లు	30
బెండకాయ	30	చామగడ్డ	50
కాకరకాయ	30	అలుగడ్డ	20
బోడకాకర	120	క్యారెట్	70
బీరకాయ	25	తెల్లవంకాయ	30
దొండకాయ	20	తోటకూర	3
చిక్కుళ్లు	40	కొత్తిమీర	20
దోసకాయ	15	చుక్కకూర	3
సొరకాయ	15	బచ్చలకూర	3

పోలీస్ సమాచారం

- డీఎస్పీ 9440795310
- వన్‌టౌన్ సీఐ 9440795314
- టు టౌన్ సీఐ 9440904304
- త్రీ టౌన్ సీఐ 9440904305
- ఓఎస్డీ 9440795302

వాహన తనిఖీల్లో రేషన్ బియ్యం పట్టివేత

పాల్వంచ రూరల్: ఇల్లెందు వైపు నుంచి పాల్వంచ వైపు లారీలో అక్రమంగా తరలిస్తున్న రేషన్‌బియ్యాన్ని ఆదివారం పా ల్వంచ పోలీసులు పట్టుకున్నారు. దమ్మపేట సెంటరులో వాహనాలను తనిఖీ చేస్తుండగ్గా అనుమానంతో ఓ లారీని ఆపి తనిఖీ చేశారు. లారీలో తరలు తున్న బియ్యానికి ఎటువంటి అనుమతులూ లేకపోవడంతో లారీని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. 100క్వింటాళ్ల బియ్యం, లారీని సీజ్ చేశారు. లారీ యజమాని, డ్రైవర్‌పై కేసు నమోదు చేసి బియ్యాన్ని పౌరసరఫరాల శాఖాధికారులకు అప్పగించారు.

సాక్షరభారత్ ఆధ్వర్యంలో ఎన్ఐవోఎస్ పరీక్ష

జూలూరుపాడు: సాక్షర భారత్ ఆధ్వర్యంలో అభ్యాసకులకు ఎన్ఐవోఎస్ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్) పరీక్షను ఆదివారం నిర్వహించారు. గ్రామ సమన్వయకర్తలు అభ్యాసకుల చేత పరీక్షలు రాయించారు. బడి మధ్యలో మానివేసిన, గతం లో నిర్వహించిన ఎన్ఐఓఎస్ పరీక్షల్లో సీ గ్రేడ్‌లో నిలిచిన అభ్యాసకులకు ఈ పరీక్షలను నిర్వహించగా మండలంలో 192 మంది హాజరయ్యారు. పరీక్ష కేంద్రాన్ని సర్పంచ్ పాయం వెంకటరమణ సందర్శించారు. పరీక్ష జవాబు పత్రాలను డీడీ కార్యాల యానికి పంపుతామని సాక్షర భాతర్ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో సాక్షర భారత్ మండల సమన్వయ కర్త బి.లక్మా, గ్రామ సమన్వయ కర్తలు డి.రవి, రేణుక, మోహన్, మంగలాల్, బాలు, రజిని, అనురాధ పాల్గొన్నారు.



పరీక్ష రాస్తున్న అభ్యాసకులు

ఉపసర్పంచ్‌కు పితృవియోగం.. ఎమ్మెల్యే పరామర్శ

జూలూరుపాడు: పాపకొల్లు ఉపసర్పంచ్ నిమ్మటూరి కనకయ్య తండ్రి హనుమంత్ (80) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే బాణోత్ మదన్‌లాల్ పాపకొల్లు గ్రామాన్ని సందర్శించి హనుమంత్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మూడు చిట్టిబాబు, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు చావా వెంకటరామారావు, రాంశెట్టి రాంబాబు, ఉపసర్పంచ్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు

'పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలి'

కొత్తగూడెం టౌన్: సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, యూపీఎస్ జిల్లా నాయకుడు ముత్తయ్య డిమాండ్ చేశారు. కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) గోడ పత్రికలను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యూఎస్‌పీసీ పిలుపు మేరకు సెప్టెంబరు ఒకటిన పెన్షన్ విద్రోహక దినంగా పాటిస్తూ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలపాలన్నారు. నూతన పెన్షన్ విధానాన్ని తీసుకురావడం సరైంది కాదన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు వెంకటేశ్వర్లు, ఎన్. వెంకటేశ్వరరావు, ఎస్. శ్యాంప్రసాద్, జోగ రాంబాబు, బి. రమేష్, టి. మాధవరావు, కృష్ణ,నటరాజ్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు

వైభవంగా శ్రావణ బోనాలు

- గ్రామదేవతల ఆలయాల వద్ద సందడి
- బోనాల సమర్పణ

జూలూరుపాడు: శ్రావణమాసం ముగింపు సందర్భంగా కాకర్లలో ఆదివారం బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు గ్రామ కూడలిలోని నాభిశిల వద్ద ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. బోనాలతో ప్రదర్శన నిర్వహించారు. పాలగుట్ట వద్ద గల పెద్దమ్మతల్లికి బోనాలను సమర్పించారు. మహిళలంతా కదలిరావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

కొత్తగూడెం సాంస్కృతికం: శ్రావణ మాసం చివరి ఆదివారం పోచమ్మ, ముత్యాలమ్మ, పెద్దమ్మతల్లి తదితర అమ్మవారి ఆలయాల్లో బోనాల సందడి నెలకొంది. అమ్మవార్లకు పసుపు, కుంకుమ, నూతన వస్త్రాలతోపాటు బోనాలు సమర్పించి భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. కొత్తగూడెంలోని కూలీలైన్, గాజుల రాజంబస్తీ, గొల్లగూడెం, బాబు క్యాంపు తదితర ఏరియాలతోపాటు సింగరేణి కార్మిక వాడలైన రామవరం, రుద్రంపూర్ ప్రాంతాలతోపాటు చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాల్లో గ్రామ దేవతలకు ఘనంగా మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల నిర్వాహకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

పాల్వంచ టౌన్: శ్రావణమాసం ఆఖరు ఆదివారం పట్టణ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లోని ముత్యాలమ్మ దేవాలయాల్లో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. పట్టణంలోని ఒడ్డుగూడెం ముత్యాలమ్మ ఆలయం, చాకలిబజారు, పాత పాల్వంచ, ప్రశాంతకాలనీ, వెంగళరావుకాలనీ, కొమ్ముగూడెం, గట్టాయిగూడెం, బొల్లోరుగూడెం, సీత రామపట్నం తదితర ప్రాంతాల్లోని ముత్యాలమ్మ ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. గాంధీనగర్ ముత్యాలమ్మ ఆలయంలో జరిగిన కార్యక్రమంలో పూజారి గడ్డం భాస్కర్ దాసు, ఆలయ ధర్మకర్త గంగపురి నాగేశ్వరరావు, కే. సోమయ్య, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



కాకర్లలో పెద్దమ్మతల్లికి మొక్కులు చెల్లిస్తున్న మహిళలు



పాల్వంచలో బోనాలతో వస్తున్న భక్తులు



పోచమ్మతల్లి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఆంధ్రజ్యోతి
ఇల్లెందు
11
సోమవారం 21 ఆగస్టు 2017

23న స్వచ్ఛభారత్ మిషన్ సమావేశం : ఎంపీడీవో

టేకులపల్లి: ఈ నెల 23న కొత్తగూడెంక్లబ్‌లో కలెక్టర్ అధ్యక్షతన స్వచ్ఛ భారత్‌మిషన్‌పై సమావేశం జరుగుతుందని ఎంపీడీవో గంటా వరప్రసాద్ ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. ఎంపీపీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, సర్పంచులు, విస్తరణాధికారి, పంచాయతీకార్యదర్శులు హాజరుకావాలన్నారు.

ఇల్లెందు సినిమాలు

కళాంజలి	- లై
లలిత్ కళామందిర్	- జయ జానకి నాయక
శ్రీ సీతారామ	- నేనే రాజు నేనే మంత్రి

నిండుకుండలా .. ఇల్లెందులపాడు చెరువు




జలకళతో ఇల్లెందులపాడు చెరువు .. అలుగువద్ద ఈత కొడుతున్న యువకులు

ఇల్లెందుటౌన్: ఇల్లెందులపాడు మంచి నీటి చెరువు అలుగుపడింది. గత మూడురోజులుగా చెరువు ఎగువప్రాంతంలో కురుస్తున్న భారీవర్షాల కారణంగా ఆదివారం ఇల్లెందులపాడు మంచినీటి చెరువు అలుగుపోస్తుంది. భారీగా వరదనీరు చేరడంతో చెరువు నిండుకుండలా కళకళలాడిపోతుంది. వేసవిలో చెరువు పూడికపనులు చేయడంతో నీరు సమృద్ధిగా నిలిచిపోవడమే గాకుండా పూర్తిస్థాయి నిండుకొని.. అలుగుపడింది. దీంతో పట్టణ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. వీరితోపాటు ప్రధానంగా యువకులు, విద్యార్థులు అలుగువద్ద కేరింతలతో ఈతలు కొడుతూ.. ఆనందోత్సహాలు వ్యక్తం చేస్తున్నారు.

తుమ్మలకు నేతలు, అధికారుల పరామర్శ




మంత్రి తుమ్మలను పరామర్శించిన జీసీసీ మేనేజర్ సతీష్, టీఆర్ఎస్వీ నాయకులు

ఇల్లెందు: రోడ్లు, భవనాలు, స్త్రీశిశుసంక్షేమ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావును గిరిజన సహకార సంస్థ(జీసీసీ)మేనేజర్ సతీష్ ఆదివారం పరామర్శించారు. హైదరాబాద్‌లో మంత్రికి పుష్పగుచ్ఛాన్నిచ్చి.. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

టీఆర్ఎస్వీ నాయకులు ..

ఇల్లెందురూరల్: మంత్రి తుమ్మల నాగేశ్వరరావును టీఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు పడిదల నవీన్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు హైదరాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కలిశారు. గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న మంత్రి తుమ్మలను పరామర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులతో మంత్రి తుమ్మల.. పలు సమస్యలపై చర్చించారు. టీఆర్ఎస్వీ విద్యార్థి విభాగాన్ని జిల్లాలో బలోపేతం చేయాలని సూచించారు. విద్యార్థి సంఘం ఇల్లెందు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మెరుగు కార్తీక్, ఉపాధ్యక్షుడు ఎండీ. రబ్బాని, ప్రధాన కార్యదర్శి కళ్యాణలోథ్, అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గ టీఆర్ఎస్వీ ఇన్‌చార్జ్ మోహన్, బషీర్, రెడ్డిసురేష్, శ్రీకాంత్ తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

మండల సర్వసభ్య సమావేశం రేపు

టేకులపల్లి: ఈ నెల 22న టేకులపల్లి మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశాన్ని మండలకార్యాలయంలో ఏర్పాటుచేయనున్నట్టు ఎంపీడీవో వరప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, సర్పంచులు, అన్ని శాఖలఅధికారులు ప్రగతి నివేదికలతో హాజరు కావాలని కోరారు.

'సీపీఎస్' రద్దు కోసం ఒకటిన ధర్నా

టేకులపల్లి: ఒకటోతేదీన 'సీపీఎస్' రద్దు చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈఏ ఆధ్వర్యంలో నిర్వహించేధర్నాను విజయవంతం చేయాలని ఉపాధ్యాయసంఘాల నాయకులు రామకృష్ణరాజు, హరిలాల్ పిలుపునిచ్చారు. టేకులపల్లిలో ఆదివారం జరిగిన ఉపాధ్యాయసంఘాల సమావేశంలో వారు మాట్లాడుతూ.. సీపీఎస్‌ను రద్దుచేసి పాతపెన్షన్‌విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ జిల్లా కేద్రంలో ఒకటిన జరిగే కార్యక్రమాన్ని విజయవంతానికి ఉపాధ్యాయులు, ఉద్యోగులు సామూహిక సెలవులు పెట్టుకొని హాజరుకావాలన్నారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి

జయంతి వేడుకలు
సేవలను కొనియాడిన నేతలు




రాజీవ్‌గాంధీ విగ్రహంవద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు .. టేకులపల్లిలో రాజీవ్‌విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

ఇల్లెందుటౌన్: దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు ఆదివారం ఇల్లెందులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. పాతబస్టాండ్‌సెంటర్‌లో ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి, నివాళులు అర్పించారు. కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కె.జానీ మాట్లాడుతూ.. దేశప్రధానిగా రాజీవ్‌గాంధీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు. ప్రధానిగా దేశాన్ని అభివృద్ధిపథంలో నడిపించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు, కొక్కు నాగేశ్వర్‌రావు, గిన్నారపు నాగేందర్, సుదర్శన్‌కోరి, అక్తర్, పోశం వెంకటేశ్వర్లు, ఎస్‌డీ.మహబూబ్, కటకం దయాకర్, జీవీ భద్రం, ధన్‌రాజ్, సురేందర్ రెడ్డి, నవీన్, అజ్మీర రవి, కృష పాల్గొన్నారు.

టేకులపల్లి: దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. టేకులపల్లిలోని బోడురోడ్డు సెంటర్‌లో రాజీవ్‌గాంధీ విగ్రహానికి కాంగ్రెస్‌పార్టీ ఎస్టీసెల్‌జిల్లా అధ్యక్షుడు బానోతు సాములునాయక్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి, నివాళులర్పించారు. సాములు నాయక్ మాట్లాడుతూ.. రాజీవ్ దేశానికిచేసిన సేవను కొనియాడారు. రాజీవ్ ఆశయ సాధనకు కార్యకర్తలు కృషిచేయాలని పిలుపనిచ్చారు. నాయకులు భూక్యా దళ్‌సింగ్, ఇస్లావతు రెడ్యానాయక్, శ్రీనివాస్, సత్యనారాయణ, శంకర్‌గౌడ్, నవీన్‌కుమార్, ఖాజామొహినూద్దీన్ పాల్గొన్నారు.

లోడింగ్, అన్‌లోడింగ్ కార్మికులను ..
'కాంట్రాక్ట్'గా గుర్తించాలి : జేఏసీ నాయకులు

ఇల్లెందుటౌన్: సింగరేణిలో నాలుగు దశాబ్దాలుగా వేబ్రిడ్జిలవద్ద పనిచేస్తున్న లోడింగ్, అన్‌లోడింగ్ కార్మికులను కాంట్రాక్ట్ కార్మికులుగా గుర్తించాలని కేంద్ర కార్మికశాఖ మంత్రి బండారు దత్తాత్రేయకు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో వారు ఆదివారం కలిశారు. అన్‌లోడింగ్, లోడింగ్ కార్మికులను కేంద్రప్రభుత్వం కాంట్రాక్ట్‌కార్మికులుగా గుర్తించి, కనీసవేతనాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్మికసంఘాల నాయకులు ఎస్‌కే.యాకూబ్ షావలీ, సమ్మయ్య, వేల్పుల వెంకన్న, రాజాబాబు, కీర్తిరెడ్డి, ఆవుల గోవర్ధన్, పులిరాజిరెడ్డి మల్లేష్‌యాదవ్ పాల్గొన్నారు. స్పందించిన కేంద్రమంత్రి.. డిప్యూటీ లేబర్ కమిషనర్‌కు చర్యలు తీసుకోవాలని కోరారు.



దత్తాత్రేయకు వినతిపత్రం సమర్పిస్తున్న కార్మికసంఘాల నాయకులు

'ఎన్ఐవోఎస్' పరీక్షలు ప్రశాంతం

ఇల్లెందురూరల్: నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు సాక్షరభారత్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఎన్ఐవోఎస్ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్‌ఆఫ్ ఓపెన్‌స్కూలింగ్)పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని ఎనిమిది గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జరిగిన పరీక్షలకు 128మంది అభ్యర్థులకు 120 మంది రాశారు. కేంద్రాలను కొత్తగూడెం జిల్లా సాక్షరభారత్ ఏపీవో నాగేశ్వర్‌రావు, మండల కో ఆర్డినేటర్ గంగాధరణి రవి పరిశీలించారు. రొంపేడ్ సర్పంచ్ సూర్ణపాక పార్వతి, గ్రామ కోఆర్డినేటర్లు వీరస్వామి,రుక్నాదేవి, రామలత, రాజు, మాధవి, సుజాత, భవాని పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ సీతారాంనాయక్ పుట్టినరోజు వేడుకలు

ఇల్లెందురూరల్: మహబూబాబాద్ ఎంపీ అజ్మీర సీతారాంనాయక్ పుట్టినరోజు వేడుకలను ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టీఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి వేడుకలను జరిపారు. ఏజెన్సీప్రజల సమస్యలపై నిత్యం పార్లమెంటులో ప్రస్తావిస్తూ.. ప్రజలకు అండగాఉంటున్న సీతారాంనాయక్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, టీఆర్ఎస్ నాయకులు కనగాల పేరయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, సిలివేరు సత్యనారాయణ, ఎస్‌డీ జానీపాష, మాధవరావు, అక్కిరాజు గణేష్, రాము, అజ్మీరభావ్‌సింగ్, గందె సదానందం, మేకల శ్యామ్, ఖాదర్‌బాబు, రాజశేఖర్, వీరస్వామి, ప్రసాద్, గంగాధర్, ఎంపీటీసీ పూనెం సురేందర్, రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.

బదిలీ అయిన అధికారికి జీఎం ఘన సన్మానం

ఇల్లెందుటౌన్: ఇల్లెందుఏరియా సింగరేణి సివిల్‌అధికారిగా పనిచేసి, కొత్తగూడెం కార్పొరేట్‌కు బదిలీ అయిన మదీన్‌బాషను ఆదివారం ఘనంగా సన్మానించారు. స్థానిక సైసీవోఏక్లబ్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో పూలమాల, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జీఎం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ఇల్లెందు ఏరియాలో మదీన్‌బాష చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఎస్ఈ రవికుమార్, సివిల్ ఇంజనీర్ ఎల్. సరిత, సివిల్ సిబ్బంది మరియు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

పాపయ్య సేవలు మరువలేనివి: ఎన్డీ నాయకులు

ఇల్లెందురూరల్: న్యూడెమోక్రసీ నాయకులు మూతి పాపయ్య పార్టీకి చేసిన సేవలు మరువలేనివని ఎన్డీ రాష్ట్ర నాయకులు చిన్నచంద్రన్న అన్నారు. మండల పరిధిలోని పోలారం గ్రామంలో ఆదివారం మూతిపాపయ్య సంతాపసభ నిర్వహించారు. పార్టీ ఆవిర్భావంనుంచి భూమి, భుక్తి, విముక్తికోసం పోరాడిన నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, జడ్పీటీసీ సభ్యురాలు చంద్ర అరుణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఆవుల కిరణ్, సర్పంచ్ వాంకుడోత్ సరోజిని, నాయినిరాజు, నాగేశ్వర్‌రావు, సావిత్రి, వాంకుడోత్ అజయ్ పాల్గొన్నారు.

గణేష్ నవరాత్రులకు ఏర్పాట్లు

ఇల్లెందుటౌన్: గణేష్ నవరాత్రుల వేడుకలు నిర్వహణకు పందిర్లు సిద్ధమవుతున్నాయి. పట్టణంలోని అన్ని వార్డుల్లో గణేష్ మండళ్లు ఏర్పాటుచేసి నవరాత్రులు నిర్వహిస్తారు. వివిధ ప్రాంతాల్లో గణేష్ మండపాలు సిద్ధమవుతున్నాయి. అలాగే, గణేష్ విగ్రహాలు అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఇల్లెందుపట్టణంలోని బస్టాండ్ సెంటర్‌తోపాటు బుగ్గవాగు సెంటర్‌వద్ద విగ్రహాలు అమ్మకాలు నిర్వహిస్తున్నారు. పట్టణంలోని ప్రధానరహదారి చర్చిసెంటర్‌లో ఏర్పాట్లుచేసిన గణేష్ మండపంవద్ద వివాదం నెలకొంది. చర్చికాంప్లెక్స్ ముందు భాగంలో ఏర్పాటు జరుగుతుండగా.. చర్చి నిర్వాహకులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. చర్చికి సమీపంలోనే మండపం ఏర్పాటు తమకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని చర్చినిర్వాహకులుఅభ్యంతరం లేవనెత్తినట్లు తెలిసింది. ఏటా ఇక్కడే ఏర్పాట్లు చేస్తున్నట్లు గణేష్ నిర్వాహకులు ప్రకటించారు.